పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే


CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 159 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 10-9-2026 పేజీలు 12 వేల 5/-


## బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్..

### ఈ సెషన్ మొత్తం సస్పెండ్ చేస్తూ తీర్మానం




**హైద్రాబాద్,సెప్టెంబర్ 9 :**
అసెంబ్లీ సమావేశాల తొలి రోజు నుంచే రేవంత్ ప్రభుత్వం నిర్బంధకాండ కొనసాగుతోంది. హామీల అమలుపై ప్రశ్నించినందుకు తొలిరోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేయించింది. ఇవాళ మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనలపై నిలదీసినందుకు సభ నుంచి సస్పెన్షన్ వేటు వేసింది. 17 మంది బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారు. ఈ సెషన్ ముగిసేంత వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతోందని తీర్మానం చేశారు. దీనిపై మిగతా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. సభ లోపలే తమ నిరసనను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బుధవారం నాడు తమ ఎమ్మెల్యేలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతించాలని కోరుతూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఇచ్చిన వాయిదా తీర్మానంపై వెంటనే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'వీ వాంట్ జస్టిస్' అంటూ సభలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు వేశారు.

## ఫాంహౌస్‌లో కుట్రపై సమగ్ర విచారణ

### సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :**
బీఆర్ఎస్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫాంహౌస్‌లో కుట్రకు ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. సభను అడ్డుకోవాలని బీఆర్ఎస్ సభ్యులు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలు అంశాలపై మాట్లాడారు. మూడు రోజుల ఘటనలకు ఫాంహౌస్ సాక్షిగా కుట్ర జరిగిందని ఆరోపించారు. అసెంబ్లీ ఘనటలపై విచారణకు ఆదేశించామని అన్నారు. దళితులను ఉద్దేశపూర్వకంగా అవమానించడం.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం.. విద్వేషాలు, అల్లర్లు రెచ్చగొట్టడం నేరమని హెచ్చరించారు. దళితులపై అణచివేత, దురాగతాలకు పాల్పడిన వారిని.. చట్టపరంగా శిక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుట్ర చేసిన వారితో పాటు అమలు చేసిన వారిని.. కోర్టులో నిలబెట్టి శిక్షించాలని నిర్ణయించామని అన్నారు.

**విచారణ అధికారిగా ఐపీఎస్ విజయ్‌కుమార్..**
ఈ ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టాలని నిర్ణయించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. విచారణ అధికారిగా ఐపీఎస్ విజయ్‌కుమార్‌ను నియమించామని వెల్లడించారు. ఈనెల 6వ తేదీన ఫాంహౌస్‌లో కుట్ర జరిగిందని ఆరోపించారు. 7వ తేదీన స్పీకర్‌పై మాటల దాడి జరిగిందని అన్నారు. 8వ తేదీన శుద్ధి కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రత్యక్షంగా పాల్గొన్న వారితో పాటు.. కుట్ర చేసిన అందరిపైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కోర్టు బెయిల్ ఇవ్వొచ్చేమో గానీ.. సమాజం మాత్రం బెయిల్ ఇవ్వదని చెప్పారు. అసెంబ్లీ ఘనటలపై విచారణకు ఆదేశించామని పేర్కొన్నారు.



**కేసీఆర్ కుట్ర పన్నారు..**
ప్రజా సమస్యలపై చర్చ కోసమే తాము అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 22ఏ భూములు సహా అన్ని అంశాలను చర్చించాలనుకున్నామని పేర్కొన్నారు. ఈ అంశాలపై చర్చ జరిగితే వారికి రాజకీయ సమాధి తప్పదని అసెంబ్లీ సమావేశాలపై కుట్ర చేశారని ఆగ్రహించారు. అసెంబ్లీ సమావేశాలకు ముందురోజు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎర్రవల్లి ఫాంహౌస్‌కు పిలిపించుకుని కుట్ర పన్నారని ఆగ్రహించారు.


## ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్‌పై భారత్ ఫోకస్..

### మోదీ-పుతిన్ భేటీలో కీలక చర్చలు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ జరగనుంది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశంలో రక్షణ, వాణిజ్యం, ఇంధనం, అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రక్షణ రంగంలో ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్ కోనుగోళ్లపై భారత్ కీలక చర్చలు జరపనున్నట్టు సమాచారం భారత్-రష్యా రక్షణ సహకారంలో ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ కీలకమైనది. భారత్ గతంలో రష్యాతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం ఒప్పందం చేసుకుంది. వాటిల్లో మూడింటిని ఇప్పటికే రష్యా నుంచి డెలివరీ తీసుకుంది. మిగిలిన రెండింటినీ ఈ ఏడాది చివర్లో అందుకోవాల్సి ఉంది. వాటి గురించి, భవిష్యత్ రక్షణ అవసరాల గురించి కూడా మోదీ-పుతిన్ చర్చించే అవకాశం ఉంది.

## ఉబర్‌లో ఇక వర్క్ ఫ్రమ్ హోమ్‌కు బ్రేక్..

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :**
ప్రముఖ రైడ్ హెయిలింగ్ సంస్థ ఉబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే సుమారు 3,300 ఉద్యోగాలను తొలగించిన సంస్థ.. ఇప్పుడు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని కూడా కఠినతరం చేసింది. ఇకపై పూర్తిగా రిమోట్‌గా పనిచేసే ఉద్యోగుల సంఖ్యను సంస్థ మొత్తం ఉద్యోగుల్లో సుమారు 1 శాతానికే పరిమితం చేయనుంది. అంటే ఇంటి నుంచే





శాశ్వతంగా పనిచేసే విధానం దాదాపుగా ముగిసినట్లే. దాదాపు 3,300 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ఉబర్ సెప్టెంబర్ 2న ప్రకటించింది. ఇది సంస్థ మొత్తం కార్పొరేట్ ఉద్యోగుల్లో సుమారు 10 శాతానికి సమానం. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఉబర్ చేపట్టిన అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే. సంస్థలో మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, చిన్న టీమ్‌లను విలీనం చేయడం, నిర్ణయాలు వేగంగా తీసుకునేలా సంస్థాగత నిర్మాణాన్ని సరళీకరించడం తమ ప్రధాన లక్ష్యాలని సీఈఓ దారా ఖోస్రోషాహి తెలిపారు. మేనేజర్ల సంఖ్యను కూడా సుమారు 20 శాతం తగ్గించనున్నట్లు సంస్థ వెల్లడించింది.. ఉద్యోగుల తొలగింపుతో పాటు ఉబర్ తీసుకున్న మరో కీలక నిర్ణయం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి సంబంధించినది (ఖఎవతీ =వఎశీవ ఔశీతీఎ ౯ాశీశ్రీఱఛఎ). వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని పరిమితం చేసినప్పటికీ ఉబర్ పూర్తిగా ఐదు రోజుల ఆఫీస్ విధానాన్ని అమలు చేయడం లేదు. సంస్థ ఇప్పటికే అమల్లో ఉన్న హైబ్రిడ్ వర్క్ పాలసీని కొనసాగించనుంది. దీని ప్రకారం ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయం నుంచి పనిచేయాలి.

## పోలీసులు దాడి చేసిన తీరును గవర్నర్‌కు వివరించాం : కేటీఆర్



**హైద్రాబాద్, సెప్టెంబర్ 9 :**
అసెంబ్లీ ముందు మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు చేసిన దాడి చేసిన తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆధ్వర్యంలో ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గవర్నర్ శుక్లాకు ఫిర్యాదు చేశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ లాంటి పరిస్థితిని వివరించడానికి వారిని సమయం అడిగాం.. మాకు సమయం ఇచ్చారు. వారికి మా పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. వారికి చిన్న ఆరోగ్యసమస్య వచ్చింది.. వారు సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా మా పార్టీ తరఫున ఆకాంక్షను తెలియజేశామన్నారు. ఇవాళ ఈ రాష్ట్రంలో నెలకొన్ని అన్ని పరిస్థితులను గవర్నర్‌కు కూలంకషంగా మా పార్టీ శాసనసభ్యులు, శాసన మండలిలో ప్రతిపక్ష నాయకులు, ఉప నాయకులు, సీనియర్ నాయకులు అంతా కలిసి చాలా వివరంగా గవర్నర్‌కు చెప్పామన్నారు. రాజకీయ వార్తలు చదవండి కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనలో ప్రజలకు అన్యాయమే జరిగిందని నల్ల టీ-షర్టులు ధరించి నిరసన తెలుపుతుంటే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీకి రానివ్వకుండా పోలీసులు దాడి చేసిన తీరును, తెలంగాణలో పరిస్థితులను గవర్నర్‌కు వివరించామన్నారు. శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిపై పురుష పోలీసుల దాడి వీడియోలను చూపించాం. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను తెలిపామన్నారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీరను లాగి దుశ్వాసనపర్వం ఎలా సృష్టించారో చెప్పామన్నారు. కేసీఆర్ చావు కోరుతూ ఎలా మాట్లాడారో గవర్నర్‌కు చెప్పామన్నారు.

**మేం చేసిన తప్పేంటి..?**
రూల్స్ కు విరుద్ధంగా తమ ఎమ్మెల్సీలను ఎలా సస్పెండ్ చేశారో గవర్నర్ శుక్లాకు చెప్పామన్నారు కేటీఆర్ . గౌరవ సభ కాదది, కౌరవ సభ, శాసన సభ కాదు.. దుశ్శాసన సభ, అదే విషయాన్ని గవర్నర్‌కు వీడియోలతో సహా వివరించామన్నారు. సభ బయట అంశాలపై డీజీపీ, సీపీతో గవర్నర్ మాట్లాడతానన్నారని వెల్లడించారు. ఫామ్ హౌస్‌కు కాంగ్రెస్ గూండాలు ఎలా వెళ్లారో గవర్నర్‌కు చెప్పామన్నారు. రాహుల్ గాంధీ తరహాలోనే బ్లాక్ టీషర్ట్ వేసుకున్నాం. మేం చేసిన తప్పేంటి.. తెలంగాణలో పరిస్థితులను గవర్నర్ శుక్లాకు వివరించాం. రాష్ట్రంలో ప్రజలకే కాదు.. ప్రజా ప్రతినిధులకూ అవమానాలే ఎదురవుతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు.

## రైల్వే మౌలిక వసతుల విస్తరణకు గ్రీన్‌సిగ్నల్..

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** దేశంలో రైల్వే మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వేలో అత్యంత రద్దీగా ఉండే ఏడు హైడెన్సిటీ కారిడార్లను నాలుగు లైన్లుగా విస్తరించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు సుమారు రూ.11 వేల కోట్ల విలువైన మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ (జజజూూ) గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేంద్రం తాజా నిర్ణయంతో ఢిల్లీ-హౌరా, హౌరా-ముంబై, ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-గువాహటి, ఢిల్లీ-చెన్నై, హౌరా-చెన్నై, ముంబై-చెన్నై మార్గాల్లో ప్రస్తుతం ఉన్న రైల్వే నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లకు పెంచనున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో దేశంలోని అనేక ప్రధాన నగరాలకు ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా ఐదు రాష్ట్రాల్లోని 14 జిల్లాలకు లబ్ధి చేకూరనుంది. దాదాపు 4,790 గ్రామాలకు రైలు కనెక్టివిటీ, రవాణా సామర్థ్యం పెరగనుంది.

## మరో పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్

### వచ్చే ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ప్రారంభం..!



**గుంటూరు, సెప్టెంబర్ 9 :**
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు. గతంలో కూడా అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించారు. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజులపాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది. ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి. మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్లపాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతోపాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్ మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.ా' తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.

## 120 ఏళ్ల నిషేధిత జాబితాలోని భూముల సమస్యకు పరిష్కారం

### సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం..



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెప్టెంబర్ 9:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించారు. అంబాజీపేట మండలం మాచవరంలో గ్రౌండ్ రెంట్ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలను ముఖ్యమంత్రి కలిశారు. ఈ క్రమంలో అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురం, మాచవరంలోని గ్రౌండ్ రెంట్ స్థలాలను 1908 సెక్షన్ 22ఏ1 జాబితా నుంచి విముక్తి కల్పిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. గ్రౌండ్ రెంట్ సైట్స్‌గా 22ఏ1 నిషేధిత జాబితాలో ఉన్న ఈ భూములకు విముక్తి కల్పించి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి అప్పగించారు. మాచవరంలోని జయంతి నగర్‌లో లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి వారితో సీఎం మాట్లాడారు. 120 ఏళ్లుగా నిషేధిత జాబితాలో ఉండిపోయిన ఈ భూములకు విముక్తి కల్పించి పత్రాలు ఇస్తున్నట్లు వివరించారు. గ్రౌండ్ రెంట్ స్థలాలను గ్రామ కంఠం భూములతో సమానంగా పరిగణించి 22ఏ1 నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లుగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు: బండి సంజయ్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 9:**
తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి.. బీజేపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల తరువాత బీజేపీ అధిష్ఠానం టార్గెట్ తెలంగాణ అని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి బీజేపీ కార్యకర్త పై అక్రమ కేసులు పెట్టి వేధించారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రి ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇచ్చే ఇళ్లు, సన్న బియ్యాన్ని కాంగ్రెస్ గొప్పగా చెప్పుకుంటోందని బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ మెడలు వంచింది బీజేపీ పార్టీ అని అన్నారు.


## ఏపీలో మూడు రోజుల పాటు వర్షాలు

**అమరావతి, సెప్టెంబర్ 9**
ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మూడు రోజుల పాటు ఏపీకి వర్ష సూచన ఉందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో మేఘావృత వాతావరణం, పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. వానల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈదురుగాలుల సమయంలో చెట్ల కింద, హోర్డింగ్స్ వద్ద ప్రజలు నిలబడవద్దని నిర్దేశించారు. గురువారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలో మోస్తరు వర్ష సూచన ఉందని అధికారులు తెలిపారు. పోలవరం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరిలో పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని చెప్పారు. తిరుపతి జిల్లాలోనూ తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయని వెల్లడించారు. మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడతాయని చెప్పుకొచ్చారు. శుక్రవారం (11 సెప్టెంబర్) ఉత్తరాంధ్రలో మేఘావృత వాతావరణం కొనసాగనుందని వెల్లడించారు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని వివరించారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. శనివారం (12 సెప్టెంబర్) విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వర్ష సూచన ఉందని చెప్పారు.

# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

**ఆత్మహత్య పరిష్కారం కాదు,సమస్యలను కుటుంబ సభ్యులతో లేదా మిత్రులతో పంచుకోవాలి**

**తోటివారితో మాట్లాడటం, వారి భావాలను అర్థం చేసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు - అనూరాధ రావు,బాలల హక్కుల సంఘం**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 09:** సెప్టెంబర్ నెలను జాతీయ ఆత్మహత్యల నివారణ అవగాహన మాసం అంటారు. చీఫ్ఱశీఱఖ్రీ ంబఱఎఱనవ జూతీవజవత్ఱశీఅ ఎశీత్ష్ట్ర.సెప్టెంబర్ 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవాన్ని ప్రపంచం అంతట నిర్వహిస్తారు. షశీతీశ్రీస ంబఱఎఱనవ జూతీవజవత్ఱశీఅ ఖుఎ. 2014-2026 సంవత్సరాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఔనూ నిర్దేశించిన థీమ్ - ఆత్మహత్యలపై మన దృక్పథాన్ని మార్చడం - అంటే సంభాషణను ప్రారంభించండి - ఝతీ ్ష్ట్రవ ఎశీఅజవతీఝఱశీఅ.ఆత్మహత్యల నివారణకై ఆత్మహత్యలపై అవగాహన పెంచడం, మానసిక ఆరోగ్యం గురించి కావలసిన సహాయం అందు బాటులో ఉంది అని అవగాహన పెంపొందించడమే లక్ష్యం.2003 నుండి ఇది ప్రారంభం అయింది. ప్రారంభించడానికి కారణాలు : ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక్కడ పిల్లల ఆత్మహత్యల గురించి బాలల హక్కుల సంఘం మాట్లాడుతుంది.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో చీజ=దీ డేటా ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లల్లో ఆత్మహత్యలు తీవ్రమైన సమస్యగా ఉంది.2024 డేటా ప్రకారం 11, 184 పిల్లల ఆత్మహత్యలు జరిగాయి.వాటి వివరాలు ఇలా ఉన్నాయి.(1): 1077 మంది పిల్లలు పరిక్ష ఫేల్యుర్ వల్ల సుసైడ్ చేసుకున్నారు.(2): కుటుంబ సమస్యలతో 3,101 పిల్లలు సుసైడ్ చేసుకున్నారు.(3): ప్రేమ వ్యవహారాల వల్ల-1671.(4): అనారోగ్య కారణాల వల్ల 1347.ఇంకా ఇతర కారణాలు - మానసిక బత్తిడి, బుల్లీయింగ్ సామజిక ఒత్తిడి మొదలైనవి. ఇవి అధికారక సంఖ్యలు మాత్రమే, వాస్తవంగా ఎక్కువ సంఖ్య ఉండవచ్చు అని అంటున్నారు.కారణం కేసు నమోదు చేయడానికి ఇష్టపడని వారు, బయటకు చెప్పడానికి భయపడే వారు కొందరు ఉంటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడ సమ్యస తీవ్రత ఎక్కువగానే ఉంది.విద్యార్థుల ఆత్మహత్మలు రైతుల ఆత్మహత్యల కంటే 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఇది ఒక పెచ్చరిక అని మానసిక నిపుణులు అంటున్నారు. విద్యార్థుల ఆత్మ హత్యలకు ప్రధాన కారణం, వారికి ఒత్తిడి పెరగడం - అటు తల్లి తండ్రల నుండి, ఇటు కాలేజి / స్కూళ్ల యాజమాన్యాల నుండి పిల్లలపై బత్తిడి తేవడం, రాంక్యుల గురించి, మార్కుల గురించి. దీన్ని తట్టుకోలేక పిల్లలు సూసైడ్స్ చేసుకుంటున్నారు. కుటుంబంలో గొడవలు, తల్లి తండ్రల మధ్య విబేధాలు ఉండడం వల్ల పిల్లలు తమ సమస్యలు ఎవరితో చెప్పుకోవాలో తెలియక సుసైడ్స్ కు పాల్పడాతున్నారు.పరీక్షల వత్తిడి - సరిగ్గా రాయక పోతే ఫెయిల్ అవడం, తక్కువ మార్కులు రావడం, ఇంట్లో చెప్పుకునే అవకాశం లేక బలైపోతున్నారు. ఇక చీజుజు,జీజుజు పరీక్షల్లో జరిగే అవకతవకల వల్ల పిల్లలు ప్రతి సంవత్సరం సుసైడ్స్ చేసుకుంటున్న విషయం తెలిసిందే.స్నేహితులు మధ్య విభేదాలు, చిన్నవయస్సు ప్రేమ వ్యవరాలు బ్రేకప్ అవడం, భావోద్వేగాలకు లోను కావడం వల్ల కూడా సూసైడ్స్ అవుతున్నాయి. ముఖ్యంగా మానసిక అనారోగ్య సమస్యలు, డిప్రెషన్, ఆందోళన. మానసిక ఒత్తిడి సమస్యలను గుర్తించలేక పోవడం.బుల్లీయింగ్ స్కూళ్లో లేదా ఆన్లైన్లో పిల్లలుబుల్లేయింగ్కు గురికావడం ఎక్కువగా మానసికి బత్తిడిని ఎవరు గుర్తించ లేక, ఎవరి సపోర్ట్ లేకపోవడం వల్ల ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి.నివారణ చర్యలు తప్పని సరిగా ఆలోచించాల్సిన సమయం. అంటే ముఖ్యంగా తల్లితండ్రుల్లో మార్పు రావలి, పిల్లలకు సమయాన్ని ఇవ్వాలి,పూర్తిగా వారు చెబుతున్న సమస్య వినాలి,వారితో ఓపెన్గా మాట్లాడి,వారి సమస్యను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.పిల్లలపై అధిక అంచనాలు పెట్టకండి, మొదటి ర్యాంకు రావాలి అనే బత్తిడి అటు పేరేంట్స్, ఇటు స్కూల్స్ పెట్టకూడదు. పిల్లలుస్వేచ్ఛగా చదువుకునేలా, సంతోషంగా పాఠశాలలకు వెళ్లేలా ఉండాలి.స్కూళ్లలో తరచుగా నిపుణులైన మానసిక వైద్యులతో కౌన్సిలింగ్ ఎర్పాటు చేయాలి. పిల్లల్లో కొన్ని సంకేతాలు గమనించాలి. పిల్లలు అకస్మాత్తుగా ఒంటరిగా ఉండడం, ఏదో కోల్పోయిన విధంగా ఉండడం,ఎవరితో మాట్లాడక పోవడం, నిరాశగా మాట్లాడడం, నిద్ర పోకపోవడం, స్నేహితులకు దూరంగా ఉండడం చేస్తారు.ఇది గుర్తించినట్లయితే పేరేంట్స్ కాని స్కూల్లో టీచర్లు కాని, హస్టల్లో ఉన్న పిల్లలు ఇతర రూంమ్మెట్స్ కాని ఈ మార్పులను గమనిస్తే,వారిని కాపాడుకోవచ్చు. వెంటనే వారిని మానసిక వైద్యుల వద్ద సంప్రదించాలిారు కౌన్సెలింగ్ ద్వారా పిల్లల్లో ఉన్న భయాలను తొలిగిస్తారు.వారిలో ఆత్మ విశ్వాసం పెంచడానికి తగిన సూచనలు, సలహాలు ఇస్తారు.వారికి కావల్సింది నీవు ఒంటరి కాదు, నీకు మేం ఉన్నాం అనే భరోసా ఇవ్వడం. ప్రతి స్కూళ్లలో, కళాశాలల్లో తరచు కౌన్సిలింగ్, వర్క్ షాప్స్ నిర్వహించాలి.టెలి మానస్ 1416 / 18008914416ఖఱతీుఅ - 18005990019ఈ నంబర్కు కాల్ చేసి మీ మానసిక సమస్య ఎదైనా మాట్లాడిన వారు మీకు గైడ్ చేస్తారు.ప్రతి విద్యార్థి జీవితం విలువైనది, కావల్సిన సహాయం తీసుకోవడం తప్పుకాదు.ఆత్మహత్యల నివారణకై, అవగాహన పెంపోందించడానికి విద్యార్థులకు అండగా పని చేద్దాం.

# హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**గ్రామ సమస్యలపై చర్చ.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం**

**సిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో హుస్నాబాద్ సెప్టెంబర్09:**

హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల పరిధిలోని 17 గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడడంతో పాటు డ్రైనేజీలు, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి వనరుల పరిరక్షణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో నీటి లభ్యతపై ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సమావేశంలో చర్చించారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు నీటి వృథాను అరికట్టేందుకు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పారిశుధ్య విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని, ప్రతిరోజూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రస్తుతం వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో నీటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో ఉన్న నీటి వనరులను పరిరక్షించడంతో




పాటు నీటి వృథాను అరికట్టాలని సూచించారు. భవిష్యత్‌లో నీటి సమస్యలు రాకుండా ఇప్పటి నుంచే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు, 17 గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది హిట్లర్ తరహా నియంతృత్వ పాలన

**ముఖ్యమంత్రిని తక్షణమే భర్తరఫ్ చేయాలి -అడుగడుగున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారనే భయంతోనే బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం**

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ ఎండగడుతూనే ఉంటుంది**

**కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ, సెప్టెంబర్ 09 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణంలోని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రజా సమస్యలపై (రైతులు, విద్యార్థులు, పారిశుద్ధ్యం తదితర అంశాలు) చేపట్టిన నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు, పత్రికా విలేకరులకు, బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న తీరును ఎండగడుతూ మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రతిపక్షం హోదాలో అసెంబ్లీలో ప్రజా సమస్యలపై నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడి చావును కోరుకునే స్థాయికి దిగజారారు. అసెంబ్లీ మొదటి రోజు ప్రతిపక్ష సభ్యులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి లాంటి సీనియర్ మహిళా శాసనసభ్యులపై అమానుషంగా ప్రవర్తించారు. కౌరవ సభను తలపించేలా, దుశ్శాసన పర్వాన్ని గుర్తుకు తెచ్చేలా దాడి జరిగినా ముఖ్యమంత్రి కనీసం విచారం వ్యక్తం చేయకపోవడం దారుణం. అసెంబ్లీ రెండో రోజున, ముఖ్యమంత్రే స్వయంగా కాంగ్రెస్ సభ్యులను రెచ్చగొట్టి, తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఫామ్ హౌస్ పైకి దాడికి ఉసిగొల్పారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు పోలీసు ఎస్కార్ట్ ఇచ్చి మరీ దాడులకు పంపించడం రాష్ట్రంలో నెలకొన్న దౌర్భాగ్య పరిస్థితికి అద్దం పడుతోంది. మూడో రోజున ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్ష సభ్యులు నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక మూకుమ్మడిగా సస్పెండ్ చేశారు. సభకు రాని కేటీఆర్, మల్లారెడ్డి లాంటి వారిని కూడా సస్పెండ్ చేయడం వారి అజ్ఞానానికి, నియంతృత్వానికి నిదర్శనం అని, రాష్ట్రంలో ప్రస్తుతం హిట్లర్ తరహా నియంతృత్వ పాలన సాగుతోంది. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారు. అసెంబ్లీ గేట్ల వద్దే ప్రతిపక్ష సభ్యుల గొంతులు నొక్కే ప్రయత్నం చేశారు. మహబూబాబాద్‌లో ధర్నా చేస్తున్న ఒక పాలిటెక్నిక్ విద్యార్థి గొంతును పోలీస్ ఇన్స్పెక్టర్ నొక్కిన ఘటన ఈ ప్రభుత్వ అరాచకాలకు పరాకాష్ట. విద్యార్థులకు స్కాలర్షిప్పులు, ఉద్యోగులకు జీతాలు లేవు. వ్యవసాయ, నిర్మాణ రంగాలు కుదేలయ్యాయి. రైతుల నెత్తిన భారం మోపేలా తీసుకొచ్చిన 22ఏ జీవో పై, కరెంటు, సాగునీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగకుండా ఉండేందుకే బీఆర్ఎస్ సభ్యులను గెంటివేశారు. హింసను ప్రేరేపిస్తూ, దాడులను ప్రోత్సహిస్తూ హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. కాబట్టి ఆయన ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచక పాలనను, అణచివేతను వివరిస్తూ ఇప్పటికే బీఆర్ఎస్ సభ్యులు గవర్నర్ కలిసి ఫిర్యాదు చేశారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, హింసాత్మక ఘటనలకు ఊతం ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తక్షణమే గవర్నర్ భర్తరఫ్ చేయాలని, మహిళా ఎమ్మెల్యేల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 09 న్యూస్ :**



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్‌లో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, తాత మధు, నవీన్ కుమార్ రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొని తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా చిగిరింత నరసింహారెడ్డి మాట్లాడుతూ, అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న శాసనసభాపతిని కించపరిచేలా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేయడం వారి అహంకారానికి, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న స్పీకర్‌పై వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని విషయమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకులు తమ పద్ధతిని మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాపాలనను ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కుట్రపూరిత ఆరోపణలు, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

## లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన కేటీఆర్

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు**

**బాలాపూర్ ( మీడియాటుడే ప్రతినిధి ) , సెప్టెంబర్ 9 న్యూస్ :**



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ లోక్‌భవన్‌లో కలిశారు. శాసనసభలో, వెలుపల బీఆర్ఎస్ నాయకులు, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు కేటీఆర్ తెలిపారు.రాహుల్ గాంధీ పార్లమెంటులో టీ-షర్ట్ ద్వారా నిరసన తెలిపిన తరహాలోనే తాము నిరసన తెలిపామని, అయితే తమ హక్కులను కాలరాస్తూ ఎమ్మెల్యేలను శాసనసభలోకి రానివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారని కేటీఆర్ ఆరోపించారు .తమపై జరిగిన దాడికి సంబంధించిన ఫోటోలు, ఆధారాలను గవర్నర్‌కు అందజేశామని తెలిపారు. ముఖ్యంగా మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల జరిగిన ఘటనలను వివరించినట్లు చెప్పారు.తమపై దాడి చేసి తిరిగి తమపైనే నిందలు మోపుతున్నారని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసం వద్ద జరిగిన ఘటనలు, 'చావు డప్పు' కొట్టిన వ్యవహారం, కేసీఆర్ ఇంటిపై దాడికి ప్రయత్నించిన అంశాలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ శాసనసభ, శాసనమండలిలోకి తమను రానివ్వకుండా ప్రభుత్వం అడ్డుకుందని కేటీఆర్ ఆరోపించారు. రాజ్యాంగం, న్యాయస్థానాల ఆదేశాలను ప్రభుత్వం గౌరవించడం లేదని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే తమను సస్పెండ్ చేశారని పేర్కొన్నారు."ఇది శాసనసభ కాదు.. కౌరవ సభ. ఇది సభ కాదు.. దుశ్శాసన సభ" అంటూ ప్రభుత్వ తీరుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. అయితే స్పీకర్‌పై తమకు పూర్తి గౌరవం ఉందని, ఆయన పేరును ఉపయోగించుకుని కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు.శాసనసభ వ్యవహారాలతో పాటు బయట జరిగిన ఘటనలపై కూడా విచారణ జరిపిస్తామని గవర్నర్ హామీ ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రజల తరఫున న్యాయం అడిగి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరినందుకే తమపై దాడులు చేశారని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు.ప్రభుత్వం విడుదల చేసినట్లు చెబుతున్నాూ× ఫోటోలు, వీడియోలపై ఇప్పటికే ఫిర్యాదు చేశామని, తప్పుడు చిత్రాలు, తప్పుడు ఫిర్యాదులు ఉపయోగించే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు.తెలంగాణలో న్యాయం జరగకపోతే జాతీయ స్థాయిలో జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.? ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ తెలిపారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా KLR, SGR


**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 09 న్యూస్**



ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందించేందుకు మహేశ్వరం నియోజకవర్గం నాయకులు ముందుకు వచ్చారు.మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో నివాసముంటున్న గుడిషేలా సరస్వతి, జ౧ శివానంద్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉండటంతో వారు సహాయం కోసం ౹ూజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డిని సంప్రదించారు.వారి పరిస్థితిని తెలుసుకున్న గోపాల్ రెడ్డి వెంటనే స్పందించి, విషయాన్ని మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జవీ రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) ద్వారా చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, వారి చికిత్సకు సహకారం అందించిన నాయకులకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.

## మరికల్ లో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 09:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు , అందరూ చదవాలి అందరూ ఎదగాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.తర్వాత అక్షరాస్యత గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని ఎవరు కూడా చదువును మధ్యలో మానివేయ రాదని ఇంటిలో ఉన్న పెద్దలు ఎవరైనా చదువు రాని వాళ్ళు ఉంటే వారికి సంతకం చేయడానికి చదవడానికి నేర్పించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. మంచిగా చదువుకుంటే జీవిత లక్ష్యం తో పాటు జీవనభృతి సంఘంలో గౌరవం దక్కుతుందని తెలియజేశారు .విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శైలజ ,వెంకటయ్య, రామకృష్ణ ,మల్లయ్య, హన్మయ్య ,అంజిలయ్య, రాజశేఖర్‌పాండురంగాచారి ,రత్నమాల ,శ్రీలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో 'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 9 (మీడియా టుడే):**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధి 14వ వార్డు మహేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల సాధన కోసం పిలుపునిచ్చిన 'చలో హైదరాబాద్' కార్యక్రమ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ పెండింగ్‌లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రావాల్సిన 6 డీఏ లను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు సంబంధించి దాదాపు రూ.10,000 కోట్ల పెండింగ్ బకాయిలు పేరుకుపోయాయని, వాటిని తక్షణమే చెల్లించాలన్నారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారుఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూపతో పాటు అర్జున్ సాగర్, వేణుబాబు, బి. శ్రీలత, రాజేశ్వరి, రమేష్, ఎస్. శ్రీలత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా కంటకం
## రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిప్పులు

**- అసెంబ్లీ ముట్టడితో హోరెత్తిన ప్రతిపక్షం.**

**రైతులు, వికలాంగులు, ఆటో కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని మండిపాటు.**

**సూర్యాపేట / హుజుర్ నగర్.**
**సెప్టెంబర్ 09. మీడియా టుడే :**
?రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంలో తెలంగాణ రాజకీయాలు తీవ్రస్థాయిలో వేడెక్కాయి. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అసెంబ్లీ ముట్టడికి దిగడంతో రాజధాని పరిసరాలు ఉద్రిక్తంగా మారాయి. పాలన 1000 రోజులు దాటినా రైతులు, వికలాంగులు, ఆటో కార్మికులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిరసన తెలియజే యడానికి వచ్చిన బాధితులు, ప్రజా ప్రతినిధులపై పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించడం దారుణమని, అరెస్టులు, అడ్డంకులతో గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ?మహిళా ఎమ్మెల్యేలకు తీవ్ర అన్యాయం సభలోనూ, వెలుపలా మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వం తీవ్ర అసభ్యంగా, అనైతికంగా ప్రవర్తిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల, ప్రజా ప్రతినిధుల స్వరానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత సర్కారుపై ఉందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని డిమాండ్ చేశారు. 1000 రోజుల వైఫల్యాలపై చార్జ్‌షీట్,ప్రభుత్వం 1000 రోజుల విజయోత్సవాల పేరిట ప్రచారార్భాటం చేసుకుంటు న్నప్పటికీ, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ చార్జ్‌షీట్ విడుదల చేశామని, ఈ ప్రజా వ్యతిరేక పాలనపై రాష్ట్రవ్యాప్త నిరసనలను మరింత ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ?రైతులు, వికలాంగులు, ఆటో కార్మికులు, పేదల హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ ఎప్పటికీ ముందుంటుంది. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు మా పోరాటం ఆగదు బీఆర్ఎస్ శ్రేణుల స్పష్టం చేశారు.0

## ఉచిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించిన
## మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్



**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 9 (మీడియా టుడే):**
నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో న్యూ ప్రతాపరుద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, నారక్కపేట గ్రామానికి చెందిన వైనాల శ్రీనివాస్ సహకారంతో ఉచిత తాగునీటి కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యూ ప్రతాపరుద్ర ఆటో యూనియన్ అధ్యక్షులు బాబు, ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**గృహనిర్మాణ పథకం ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేయాలి**



**సూర్యాపేట / హుజుర్ నగర్,**
**సెప్టెంబర్ 09. మీడియా టుడే :**
హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి రామస్వామి గుట్టవద్ద గత ప్రభుత్వ హాయంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పొజిషన్ ఇచ్చి గృహనిర్మాణ పథకం ద్వారా రూ 5 లక్షల నిధుల కేటాయింపు చేయాలని కోరుతూ తహసిల్దార్ బండా కవితకు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసు, కమిషనర్ కే సతీష్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎటువంటి జీత భత్యాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర నీటి పారుదల ఫౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ప్రింట్ మీడియా ఎలక్ట్రానికి మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అంగన్వాడికి కేంద్రానికి తాళం వేసిన ఇంటి యజమాని



**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 09. మీడియా టుడే :**
హుజుర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి ఇంటి యజమాని తాళం వేసిన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గత కొద్ది నెలలుగా ప్రభుత్వం నుంచి అద్దె బకాయిలు విడుదల కాకపోవడంతో విసుగు చెందిన భవన యజమాని కేంద్రానికి తాళం వేసినట్లు సమాచారం.?ఈ చర్య వల్ల కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు రోజువారీ అందాల్సిన పౌష్టికాహార పంపిణీ నిలిచిపోయింది. ముఖ్యంగా ప్రభుత్వం అందించే గుడ్లు, బాలామృతం వంటి పోషకాహారం అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రం మూతపడటంతో పిల్లలు, మహిళలు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది.?గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు కీలకమైన అంగన్‌వాడీ కేంద్రం ఇలా అద్దె బకాయిల కారణంగా మూతపడటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?సంబంధిత మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను వెంటనే చెల్లించి కేంద్రాన్ని పునఃప్రారంభించాలని గ్రామస్తులు, లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. పోషకాహార పంపిణీలో ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# ఆత్మహత్య వద్దు.. జీవితం ముద్దు



సెప్టెంబర్ 10 -- ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా... కష్టం లేని రోజు అంటూ ఏదీ ఉండదు. కన్నీళ్లను దాటుకుంటూ ముందుకు సాగడమే జీవితం. ఎన్ని సమస్యలు ఎదురైనా వాటికి పరిష్కారం వెతకాలి తప్ప.. ఆత్మహత్య చేసుకోవడం పరిష్కారం కాదు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం ఒక ప్రాణాన్ని మాత్రమే కాదు.. ఒక కుటుంబ భవిష్యత్తును కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతి చిన్న విషయాన్నీ అతిగా ఆలోచించడం, సమస్య తీవ్రతను వాస్తవానికి మించి ఊహించుకోవడం, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారితో సంబంధాలను తగ్గించుకుని సోషల్ మీడియాకు ఎక్కువగా దగ్గరవడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. క్రమంగా ఒంటరిగా ఉండటానికి ఇష్టపడటం, నిత్య జీవిత కార్యకలాపాలపై ఆసక్తి తగ్గడం వంటి మార్పులు మానసిక ఒత్తిడికి సంకేతాలుగా ఉండవచ్చు.ఒత్తిడి ఎక్కువకాలం కొనసాగితే ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇవి ఎవరికైనా, ఏ వయసులోనైనా రావచ్చు. అందువల్ల మానసిక సమస్యలను బలహీనతగా చూడకుండా.. అవసరమైన సమయంలో కౌన్సెలింగ్, వైద్య సహాయం తీసుకోవాలి.

**తెలంగాణలో ఆత్మహత్యలు ఆందోళనకరం :**
నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (చీజ=దీ) గణాంకాల ప్రకారం తెలంగాణలో ఆత్మహత్యల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యల రేటు 28.6గా నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. దేశవ్యాప్తంగా జాతీయ సగటు 12.2గా ఉండగా, తెలంగాణలో ఈ రేటు దానికి రెండింతలకుపైగా ఉంది.రాష్ట్రంలో ఏడాదిలో 10,975 మంది ఆత్మహత్యలకు పాల్పడినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 10,580గా ఉండగా, సుమారు 3.7 శాతం పెరుగుదల నమోదైంది.

**యువతే అత్యధికంగా ప్రభావితం:**
ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో యువత, మధ్య వయస్కుల సంఖ్య అధికంగా ఉండటం మరింత ఆందోళన కలిగించే అంశం.18 ఏళ్లలోపు వారు: మొత్తం ఆత్మహత్యల్లో సుమారు 8.5 శాతం మంది ఈ వయస్సు పరిధిలో ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. చదువుల ఒత్తిడి, పరీక్షల్లో వైఫల్యం, తల్లిదండ్రుల అంచనాలను అందుకోలేకపోవడం, ప్రేమ వ్యవహారాలు తదితర అంశాలు ప్రభావం చూపుతున్నాయి.18 నుంచి 30 ఏళ్ల యువత: అత్యధికంగా ప్రభావితమవుతున్న వయస్సు వర్గాల్లో ఇది ఒకటి. మొత్తం ఆత్మహత్యల్లో సుమారు 35--40 శాతం మంది ఈ వయస్సు పరిధిలో ఉన్నట్లు పేర్కొనబడింది. నిరుద్యోగం, కెరీర్‌లో స్థిరపడలేక పోవడం, ప్రేమ వైఫల్యాలు, ఆర్థిక సమస్యలు, క్షణికావేశ నిర్ణయాలు ఇందుకు కారణాలుగా కనిపిస్తున్నాయి.30 నుంచి 45 ఏళ్లు: సుమారు 30 శాతం మంది ఈ వయస్సు వర్గానికి చెందినవారిగా పేర్కొనబడింది. కుటుంబ బాధ్యతలు, ఆర్థిక ఇబ్బందులు, వ్యాపార నష్టాలు, అప్పుల భారం వంటి సమస్యలు తీవ్ర ఒత్తిడికి దారితీస్తున్నాయి.45 నుంచి 60 ఏళ్లు: సుమారు 15--18 శాతం మంది ఈ వయస్సు వర్గానికి చెందినవారిగా గణాంకాలు సూచిస్తున్నాయి. కుటుంబ కలహాలు, దీర్ఘకాలిక అనారోగ్యం, ఉపాధి కోల్పోవడం వంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయి.60 ఏళ్లు పైబడిన వారు: సుమారు 7--8 శాతం మంది ఈ వర్గంలో ఉన్నట్లు పేర్కొనబడింది. వృద్ధాప్యంలో వచ్చే అనారోగ్య సమస్యలు, ఒంటరితనం, కుటుంబ సభ్యుల ఆదరణ తగ్గడం వంటి అంశాలు మానసిక వేదనకు కారణమవుతున్నాయి.

**కుటుంబ సమస్యలే ప్రధాన కారణం:**
తెలంగాణలో నమోదైన ఆత్మహత్యల గణాంకాల్లో లికుటుంబ సమస్యలు 42.6 శాతం (4,675 కేసులు)లితో ప్రధాన కారణంగా ఉన్నట్లు పేర్కొనబడింది. అనారోగ్యం కారణంగా 20.1 శాతం (2,209 మంది) ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అలాగే ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధల కారణంగా 1,313 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొనబడింది.మరో ఆందోళనకర అంశం ఏమిటంటే.. పురుగుల మందు సేవించడం ద్వారా ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య తెలంగాణలో 4,252గా నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. వ్యవసాయ రంగంతో అనుబంధం ఉన్న కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక, మానసిక ఒత్తిళ్ల తీవ్రతను ఇది సూచిస్తోంది.

**టీనేజర్లను అర్థం చేసుకోవాలి :**
యుక్తవయస్సులో పిల్లల్లో శారీరకంగా వేగంగా మార్పులు వచ్చినప్పటికీ, భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యం పూర్తిగా అభివృద్ధి చెందడానికి ఇంకా సమయం పడుతుంది. ఈ దశలో స్వేచ్ఛ, ప్రైవసీ, స్నేహితుల ప్రాధాన్యత వంటి అంశాలు ఎక్కువగా కనిపిస్తాయి.అందుకే తల్లిదండ్రులు పిల్లలను అతిగా నియంత్రించడం ఎంత తప్పో.. పూర్తిగా పట్టించుకోకుండా వదిలేయడం కూడా అంతే తప్పని గుర్తించాలి. పిల్లల బలాలు, బలహీనతలను గుర్తించి వారిని సరైన దిశలో నడిపించాలి.'మేము చెప్పినట్టే వినాలి' అనే ధోరణి కంటే.. 'నీ సమస్య ఏమిటో చెప్పు.. కలిసి పరిష్కారం వెతుకుదాం' అనే వైఖరి పిల్లలకు భరోసా ఇస్తుంది.టీనేజర్లల...

# ఒక పక్క విద్యుత్ కోతలు - ఇంకో పక్క సాగునీటి కష్టాలు

**- సకాలంలో స్పందించని విద్యుత్ అధికారులు- అగమ్యగోచరంగా రైతుల పరిస్థితి.**

**చివరి భూములకు అందని సాగర్ జలాలు- మంత్రి ఉత్తమ్ ఇలాకాలో రైతుల గోడు వినేదెవరు**

**సూర్యాపేట / పాలకీడు, సెప్టెంబర్ 09.**
**మీడియా టుడే :**
విద్యుత్ కొతలు, లోవోల్టేజీ సమస్యలతో పాలకీడు మండలంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల కమిటీ సభ్యుడు గుడుగుంట్లపాలెం మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రం లో పాత్రికేయులతో మాట్లాడుతూ.. సాగర్ జలాలు విడుదలైన ప్పటికీ కాలువలకు సమీపంలోని భూములకు మాత్రమే నీరు అందుతుండగా, ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేవారని, ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ సరఫరాను క్రమంగా తగ్గించిందని వెంకటయ్య ఆరోపించారు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు విద్యుత్ కొరత తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ నియోజకవర్గంలోనే విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉండటం విచారకరమని అన్నారు. లోవోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని, దీంతో రైతులు అదనపు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోందని తెలిపారు. అధికారులు సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**చివరి భూములకు సాగర్ జలాలు ఏవీ..?**
గతంలో సీపీఎం పార్టీ నుంచి మిర్యాలగూడ ఎమ్మెల్యేగా జూలకంటి రంగారెడ్డి ఉన్న సమయంలో సాగర్ నీటిమట్టం 480 అడుగుల వద్ద ఉన్నప్పటికీ సాగునీటిని విడుదల చేసిన సందర్భాలను ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం సాగర్‌లో నీటిమట్టం 530 అడుగులకు పైగా ఉన్నప్పటికీ ఆయకట్టు చివరి భూములకు పూర్తిస్థాయిలో నీరు అందకపోవడం ఆందోళనకరమన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఖమ్మం జిల్లా పాలేరు చెరువుకు రెండుసార్లు నీటిని తరలించినప్పటికీ, మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గంలోని పంట పొలాలకు అవసరమైన సాగునీరు అందకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు పంటలు పండిస్తేనే ప్రభుత్వం ప్రజలకు సన్న రకం బియ్యాన్ని అందించగలుగు తుందని, కానీ రైతుల పొలాలకే సాగునీరు, విద్యుత్ అందకపోతే పంటలు ఎలా పండుతాయని వెంకటయ్య ప్రశ్నించారు. ఉమ్మడి నేరేడుచర్ల మండలంలోని దుర్శించర్ల, పాలకీడు



మండల పరిధిలోని సబ్‌స్టేషన్ల నుంచి సరఫరా అవుతున్న విద్యుత్‌లో లోవోల్టేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మంత్రి తక్షణమే స్పందించి వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి




**త్రిపురారం: సెప్టెంబర్ 9**
**మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో)**
వినాయక చవితి వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహి ంచాలని ఎస్సై కైగూరి నరేష్ సూచించారు. త్రిపురారం రైతు వేదికలో వినాయక చవితి వేడుకల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశానికి హాలియా సీఐ ఎస్. రాఘవరావు హాజరయ్యారు. పోలీసు అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై విచారణకు

## జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ NCPCR

### చర్యల నివేదిక కోరుతూ మరోసారి రిమైండర్


डॉ. सुधा चौधरी
Dr. Sudha Chaudhary
रजिस्ट्रार
Registrar

भारत सरकार
GOVERNMENT OF INDIA
राष्ट्रीय बाल अधिकार संरक्षण आयोग
NATIONAL COMMISSION FOR PROTECTION OF CHILD RIGHTS

F.No. TL- 99828/NCPCR/2026-27/EDU

Date: 24/08/2026

To,

District Magistrate,
District-- MedchalMalkajgiri
E-mail- collector-mdl@telangana.gov.in
Phone- 4029-700821

Subject: Regarding inquiry of Oxford International School.

Sir/ Madam,

The National Commission for Protection of Child Rights (hereinafter referred to as 'the Commission') is a statutory body constituted u/s 3 of the Commission for Protection of Child Rights (CPCR) Act, 2005 to protect child rights and other related matters in the Country. The Commission is mandated to monitor the proper and effective implementation of the Protection of Children from Sexual Offences (POCSO) Act, 2012; Juvenile Justice (Care and Protection of Children) Act, 2015, and Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009.


2. NCPCR has received a complaint from Shri S. Umesh Kumar on 07.07.2026. The complainant alleged that an inquiry was required to ascertain whether Oxford International School was complying, wherever applicable, with Section 12(1)(c) of the Right of Children to Free and Compulsory Education Act, 2009, by admitting children from the Economically Weaker Sections (EWS) and Disadvantaged Groups (DG). The matter was referred to the District Education Officer, Medchal-Malkajgiri, Telangana. (copy of the complaint is enclosed)

3. You are requested to submit ATR within 07 days of the receipt of the letter.

Yours sincerely,

(Dr. Sudha Chaudhary)
Registrar, NCPCR

5th Floor, Chanderlok Building, 36, Janpath, New Delhi-110 001 / पंचम तल, चन्द्रलोक बिल्डिंग, 36, जनपथ, नई दिल्ली-110 001
Ph: 011-23478204, E-mail: registrar.ncpcr@nic.in, Web: www.ncpcr.gov.in


भारतसरकार
GOVERNMENT OF INDIA
राष्ट्रीयबालअधिकारसंरक्षणआयोग
NATIONAL COMMISSION FOR PROTECTION OF CHILD RIGHTS
नईदिल्ली-110001
New Delhi - 110001

File No.: TL- 99828/NCPCR/2026-27/EDU

Reminder-1
Date: 09/09/2026

To,

District Magistrate,
District-- MedchalMalkajgiri
E-mail- collector-mdl@telangana.gov.in
Phone- 4029-700821

Subject: Regarding inquiry of Oxford International School.

Sir/ Madam,

Attention is invited to the Commission's Letter No: TL- 99828/NCPCR/2026-27/EDU vide dated 24.08.2026, wherein the Commission has shared with you a complaint on the aforementioned subject.

2. You were requested to investigate into the said matter and further submit an action taken report to the Commission. However, an Action Taken Report has not been received by the Commission on the said matter.

3. Accordingly, you are requested to send the requisite report within 07 days from the receipt of this letter.

Yours sincerely,

(Dipita Bhattacharya)
Senior Consultant, Education
NCPCR

5th Floor, Chanderlok Building, 36 Janpath, New Delhi-110001
Ph:011-23478200, Fax:011-23724026, Web: www.ncpcr.gov.in,
Email: registrar.ncpcr@nic.in, Lodge your complaint at: www.ebaalnidan.nic.in

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 09:** మెద్చల్--మల్కాజిగిరి జిల్లాలోని ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవహారంపై జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (చీజూాజ=) విచారణకు ఆదేశించింది.సామాజిక కార్యకర్త మరియు ఖఅశీష ౼శీబతీ =అస్త్రష్ట్రం వాశీఎఅవ్ఎ అధ్యక్షుడు ఎస్. ఉమేష్ కుమార్ 07.07.2026న చీజూాజ=కు సమర్పించిన ఫిర్యాదులో, సంబంధిత నిబంధనల ప్రకారం పాఠశాలలో విద్యాహక్కు చట్టం, 2009లోని సెక్షన్ 12(1)(ఎ) అమలు, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (జుఔ) మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాలు (ఉ+) చెందిన పిల్లలకు 25 శాతం ప్రవేశాల నిబంధన అమలవుతోందా అనే అంశంపై విచారణ జరిపించాలని కోరారు.ఈ ఫిర్యాదును పరిశీలించిన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (చీజూాజ=), 24.08.2026న మెద్చల్--మల్కాజిగిరి జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖ పంపి, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ జరిపి ూాష్ఱశీఅ ఖఎవఅ =వజూాశీతీ (ూు=) ను 7 రోజుల్లో కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది .అయితే, నిర్ణీత సమయంలో చర్యల నివేదిక అందకపోవడంతో చీజూాజ= 09.09.2026న =వఎఱఅఎవతీ-1 జారీ చేసింది. ఈ రిమైండర్‌లో, గతంలో పంపిన లేఖను ప్రస్తావిస్తూ, ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు సంబంధించిన అంశంపై విచారణ జరిపి, 7 రోజుల్లో అవసరమైన నివేదికను సమర్పించాలని జిల్లా మేజిస్ట్రేట్‌ను మరోసారి ఆదేశించింది.చీజూాజ= తన లేఖలో, బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాల అమలును పర్యవేక్షించడం తమ చట్టబద్ధ బాధ్యత అని స్పష్టం చేసింది. ముఖ్యంగా =ఉజు ూాష్, 2009, ూాఅజూాా ూాష్, 2012 మరియు జీబజవఅఱశ్రీవ జీబర్‌ఱఎవ ూాష్, 2015 వంటి చట్టాల సమర్థవంతమైన అమలుపై కమిషన్ పర్యవేక్షణ బాధ్యత కలిగి ఉందని పేర్కొంది."పిల్లల విద్యాహక్కు అమలుపై పూర్తి స్థాయి విచారణ జరగాలి". ఈ సందర్భంగా ఎస్. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ:"విద్యాహక్కు చట్టం ద్వారా పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లలకు కల్పించిన హక్కులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా వాస్తవంగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. చీజూాజ= స్వయంగా విచారణకు ఆదేశించి, ఇప్పుడు చర్యల నివేదిక సమర్పించకపోవడంతో రిమైండర్ జారీ చేయడం ఈ అంశం ప్రాధాన్యతను తెలియజేస్తోంది. జిల్లా యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు మరియు కమిషన్‌కు స్పష్టంగా తెలియజేయాలి."అలాగే, పాఠశాలలలో =ఉజు నిబంధనలు, జుఔ/ఉ+ పిల్లలకు అందాల్సిన ప్రవేశ హక్కులు మరియు ఇతర బాలల హక్కులు సమర్థవంతంగా అమలయ్యేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచాలని ఆయన కోరారు.

# ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి

### సర్పంచుల పోరం అధ్యక్షులు బొయిని దేవరాజు

### పారిశుధ్య కార్మికుల వేతనాలు, అత్యవసర సేవలకు ఆటంకాలు సర్పంచుల ఆరోపణ

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 09**

సిరిసిల్ల జిల్లాలోని గ్రామపంచాయతీల ఆర్థిక, పరిపాలనా వ్యవహారాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పంచాయతీ నిధుల విత్‌డ్రాల్ విషయంలో ఉప సర్పంచ్‌లకు ఉన్న సంయుక్త 'చెక్ పవర్' అధికారాన్ని తక్షణమే రద్దు చేయాలనే డిమాండ్‌తో వివిధ గ్రామాల సర్పంచులు బుధవారం జిల్లా కలెక్టరేట్ లో పెద్దఎత్తున నిరసన వినిపించారు. ఈ మేరకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సమగ్ర అభివృద్ధి, పారిశుధ్యం, నిత్య పరిపాలన బాధ్యతలన్నీ సర్పంచులపైనే ఆధారపడి ఉంటాయన్నారు. స్థానిక ప్రజలకు నేరుగా జవాబుదారీగా ఉండే సర్పంచులకు తమ బాధ్యతలకు అనుగుణంగా స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే పరిపూర్ణ అధికారాలు కల్పించాలని కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఉప సర్పంచుల చెక్ పవర్ నిబంధన వల్ల గ్రామాల్లో రాజకీయ విభేదాలు, ఆధిపత్య పోరు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెక్కులు, డిజిటల్ సంతకాలపై ఉప సర్పంచులు సంతకాలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల పారిశుధ్య కార్మికుల వేతనాలు, వీధిదీపాలు, తాగునీటి నిర్వహణ వంటి అత్యవసర సేవలతో కూడిన పనులు గ్రామీణ అభివృద్ధి పనులు బిల్లులు నిలిచిపోతున్నాయని తెలిపారు. .గ్రామపంచాయతీలలో అవాంతరాలు లేని పరిపాలన సాగాలంటే ఉప సర్పంచుల చెక్ పవర్ విధానాన్ని రద్దు చేసి, సర్పంచులకు పూర్తిస్థాయి బాధ్యతలు, అధికారాలు అప్పగించాలని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

### పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 9**

శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కాళోజీ తన రచనలు, కవిత్వం ద్వారా సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి పై కాళోజీకి ఉన్న అభిమానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాస చారి, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, డీవైఎస్ఓ రాందాస్, పరిశ్రమల శాఖ జీఎం హన్మంతు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా అల్బెడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, కలెక్టరేట్ పర్యవేక్షకులు ఉమారాణి, వైశాలి, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలు కన్నెబోయిన కొమురమ్మ కుటుంబ సభ్యులకు10వేల ఆర్థిక సహాయం


### అందచేసిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో బుధవారం రోజు నిరుపేద కుటుంబానికి చెందిన కన్నబోయిన కొమరమ్మ మరణించడం జరిగింది . వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గ్రామ మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య మరియు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బచ్చు రాధా కిషన్ చెరో 5000o5000=10000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, వార్డ్ మెంబర్ వడ్లకొండ ధనలక్ష్మి, నరసింహ, మాజీ సర్పంచ్ ఉప్పల నరసింహ, మండల నాయకులు మోతే యాదగిరి రెడ్డి, భాష బోయిన యాదమల్లయ్య, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ల మణికుమార్, నాయకులు దొంతరబోయిన వెంకటయ్య, భాషబోయిన ఐలయ్య, యాట ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, భాషబోయిన శంకరయ్య, హనుమంతుల తిరుమలేశు, భాషబోయిన యాదగిరి, ఐలయ్య, సిపిఎం మండల నాయకులు భాషబోయిన రాములు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్‌లో రూ.1 కోటి సి ఎస్ ఆర్ నిధులతో నాలుగు అంబులెన్సులు ప్రారంభం

### గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలకు మరింత ఊతం



**మీడియా టుడే( మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 9)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో రూ.1 కోటి సి ఎస్ ఆర్ నిధులతో నాలుగు కొత్త అంబులెన్సులను బుధవారం ప్రారంభించారు.ఈ అంబులెన్సులను జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్ సి ఎస్ టి ) సభ్యులు, కార్యక్రమానికి అతిథిగా హాజరైన జాటోతు హుస్సేన్ నాయక్ ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను సకాలంలో ఆసుపత్రులకు తరలించడంతో పాటు, మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేసే సమయంలో ఈ అంబులెన్సులు కీలకంగా ఉపయోగపడనున్నాయి. ఓఎన్‌జీసీ (ఓ ఎన్ జి సి ) ఆర్థిక సహకారంతో, సాత్విక్ రూరల్ అండ్ అర్బన్ ఇంటిగ్రేటెడ్ అసోసియేషన్ (ఎస్ ఆర్ వై ఐ ఎ ) ఆధ్వర్యంలో రూ.1 కోటి వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ అంబులెన్సులు అందుబాటులఉండనున్నాయి.కార్యక్రమంలోడీఎంఒహెచ్ఓ డాక్టర్ బుర్యా రవి రాథోడ్ గౌడ్, గూడూరు పి హెచ్ సి ఎంఆర్‌ఓ నాగభవాని, సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్ గౌడ్, ఓ ఎన్ జి సి డీజీఎం ( హెచ్ ఆర్ ) ఎం. శ్రీనివాస్ గౌడ్, ఓ ఎన్ జి సి ఏఎస్ఎమ్ కెవికే రాజు రావు, ఎస్ ఆర్ వై ఐ ఎ అధ్యక్షుడు సిహెచ్. రమేష్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, లింగాల సుధీర్ రెడ్డి, మేరెడ్డి సురేందర్, చెవిటి ఐలయ్య, గుగులోతు రాంబాబు, పడాల నాగరాజు, సర్పంచులు వీరన్న, కమల, ఉపసర్పంచ్ సాయికుమార్, ముత్యం సురేష్, అనిల్, మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ స్ఫూర్తి చిరస్మరణీయం

### ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు



**త్రిపురారం: సెప్టెంబర్ 9 మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో)**

ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను త్రిపురారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా ప్రజల సమస్యలు, సామాజిక అసమానతలు, అన్యాయాలను ఎత్తిచూపారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రజల జీవితాలను తన సాహిత్యానికి వస్తువుగా చేసుకుని, సామాన్యుడి గొంతుకగా నిలిచిన కాళోజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.సమాజంలో నెలకొన్న సమస్యలపై ప్రజల్లో చైతన్యం కలిగించడంలో కాళోజీ రచనలు విశేష పాత్ర పోషించాయని అన్నారు. ఆయన సాహిత్య సేవలను స్మరించుకోవడంతో పాటు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్ మనుమరాలు 21వ రోజుశుభకార్యక్రమం మరియు భీమగాని వారి నూతన దోతి పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి నాణ్యమైన కోతలు లేని విద్యుత్ ఇవ్వాలని గాంధీ చౌరస్తా దగ్గర ధర్నా చేసిన రైతులు



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం పాముకుంట గ్రామం బుధవారం రోజు రాజాపేట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా దగ్గర పాముకుంట రైతులు నాణ్యమైన విద్యుత్ వ్యవసాయ అవసరాలకు ఇవ్వాలని కోతలు లేని కరెంటు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చూడాలని అధికారులను వేడుకుంటూ ధర్నా చేయడం జరిగింది.

# ఆత్మకూరులో షోలంకి సుభాష్ కి ఘన నివాళులు



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి ఇతర ప్రాంతం నుంచి పని కోసం వచ్చి, ఇక్కడే ఆత్మకూరు మెయిన్ రోడ్డుపై బీటీ కమ్మర పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న షోలంకి సుభాష్ (46) మృతి చెందడం బాధాకరం.వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఉగ్గె నరేష్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గట్టు రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించడం జరిగిందని అన్నారు.

# నల్లమల ప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డ పల్లవికి ఎంబిబిఎస్ లో సీటు



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 9):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం గుంపన్పల్లి గ్రామానికి చెందిన రాత్లవత్ గోపాల్ కుమార్తె పల్లవి ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. ఈ సందర్భంగా సర్పంచ్ కేతావత్ భాస్కర్ నాయక్ గ్రామ పెద్దలు ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంతాల్లోని పేదింటి గిరిజన బిడ్డ పల్లవికి ఎంబిబిఎస్ సీటు సాధించడం హర్షించదగ్గ విషయమని, వైద్యురాలిగా పల్లవి ఎదిగి గ్రామీణులకు సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

# వలిగొండ మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడోత్సవాలు - 2026 ప్రారంభం

## క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 09**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎస్. భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడోత్సవాల్లో అండర్--14,అండర్--17 బాల బాలికల విభాగాల్లో ఖో--ఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి.క్రీడా పోటీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి జి. జలంధర్ రెడ్డి ప్రసంగిస్తూ, ప్రముఖ హాకీ క్రీడాకారుడు, భారత క్రీడా రంగానికి ఆదర్శప్రాయుడైన మేజర్ ధ్యాన్ చంద్ జీవన ప్రస్థానం, క్రీడా విజయాలను ప్రస్తావిస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. క్రీడల్లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, క్రీడా స్ఫూర్తి ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. అనంతరం స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నిరంతర సాధనతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని క్రీడాకారులకు సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ, పరస్పర గౌరవంతో క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపుని చ్చారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో ముందుంటూ మీరు కంటున్న కలలను సహకారం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు ఆయన సూచించారు.ఈ క్రీడోత్సవాలను ప్రధానోపా ధ్యాయులు, ఎంఈఓ సుంకోజు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి,



సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ రెడ్డి , ఉప సర్పంచ్ మలుగ మాధవి, ఏఎంసీ చైర్మన్ విజయలక్ష్మి, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు పాలకుర్ల వెంకటేశం, జీహెచ్ఎంలు నరేష్, శ్రీ కృష్ణ ప్రసాద్, కనకదుర్గ, ఎస్జీఎఫ్ఐ జి. చండిదాస్, టీజీపీఈటీఏ జిల్లా అధ్యక్షులు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ , మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్, ఏ.డి.ఈ. మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు. క్రీడోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులను అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు తెలిపారు.

# సాగునీటి దోపిడీని అడ్డుకుంటాం

## డిండి ప్రాజెక్టు పేరుతో తరలించే నీటిని వెంటనే నిలిపివేయాలి



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 9):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో బుధవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్తూపం దగ్గర ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా జలసాధన జేఏసీ నేతలు కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల జల సాధన జేఏసీ పిలుపు మేరకు, సాగునీరు దోపిడిని అరికట్టే వరకు పోరాడతామ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్,వెల్టూరు గొందిమల్ల బ్యారేజీని నిర్మించాలి, అమ్రాబాద్ లెఫ్ట్,జూరాల-గట్టుఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టాలని,, కల్వకుర్తి, నెట్టెంప్రాజెక్టు, భీమా, కోయల్ సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిల అందుబాటులో తేవాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని రైతులకు దకాల్సిన సాగునీరు డిండి ప్రాజెక్ట్ పేరిట తరలించే చర్యను వెంటనే నిలిపివేయాలని. లేనిపక్షంలో పెద్ద ఎత్తున తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక నారాయణ, రాజ్యాంగ పరిరక్షణ సమితి విజయ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం, జక్క బాలకృష్ణయ్య, దండోరా నేత సాంబయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్, టీజేఏసీ శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం నేత బాలయ్య, రామ్ రహీం యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఓయూజెఏసి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో

# కల్మల్చెరువు వాసికి పిహెచ్‌డి పట్టా ప్రదానం

**గరిడేపల్లి: సెప్టెంబర్9: మీడియా టుడే:**
?ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవ వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లోని టాగూర్ సభాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, భారత్ బయోటెక్ నిర్వాహకులు పద్మశ్రీ డాక్టర్ కృష్ణ ఎల్లా, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మోలుగరం తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకలో వివిధ పరిశోధనా విభాగాల్లో పట్టాలు పూర్తి చేసుకున్న పరిశోధకులకు ఘనంగా డాక్టరేట్ పట్టాలను అందజేశారు.?ఈ వేడుకల్లో సూర్యాపేట జిల్లా, కల్మల్చెరువు గ్రామానికి చెందిన రెగట్టి రాధిక చరిత్ర విభాగంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. గోల్కొండ కుతుబ్ షాహీల దౌత్య సంబంధాల ప్రభావం పునఃపరిశీలన (1518-1687)అనే అంశంపై ప్రొఫెసర్ బి. లావణ్య పర్యవేక్షణలో ఆమె ఈ సుదీర్ఘ పరిశోధనను పూర్తి చేశారు.?రాధిక ప్రస్తుతం సంగారెడ్డిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస న్యాయ కళాశాలలో (పురుషులు) చరిత్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తన భర్త రెగట్టి అజయ్ అందించిన నిరంతర ప్రోత్సాహంతోనే ఈ పరిశోధనను దిగ్విజయంగా పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు.?ఉన్నత విద్యలో మరొక కీలక మైలురాయిని అధిగమించి డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి సాధించిన ఈ విద్యా గుర్తింపు, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి గొప్ప స్ఫూర్తినిస్తుందని ఆకాంక్షించారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలు అమరం

## సిపిఐ నాయకులు పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి: సెప్టెంబర్ 9: మీడియా టుడే:**
భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాడి వేలాది గ్రామాలను విముక్తి చేయడంతో పాటు పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.?తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా బుధవారం గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలోని అమరవీరులు పోటు ఎర్రమ్మ, రాఘవయ్యల స్థూపాలను, అలాగే వెలిదండ గ్రామంలోని మేదరమెట్ల మట్టయ్య స్థూపాన్ని ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు.?ఈ సందర్భంగా పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో పేద ప్రజల పక్షాన నిలబడి తుపాకులు పట్టిన చరిత్ర ఎర్రజెండాదేనని, ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. పేద ప్రజల బతుకులు మారాలంటే ఎర్రజెండా రాజ్యం రావాల్సిందేనని, సమసమాజ నిర్మాణం కోసం ప్రజలందరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, రంగాపురం గ్రామ సర్పంచ్ కట్ట కళ్యాణి, మండల కార్యవర్గ సభ్యులు తిరగమల్ల కిరణ్, కట్ట అశోక్, గ్రామ కార్యదర్శి కుంభం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహం అమరం: ఆపదలో ఉన్న మిత్రురాలికి పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆర్థిక భరోసా

**గరిడేపల్లి: సెప్టెంబర్ 9: మీడియా టుడే:**
చదువుకున్న రోజులు పూర్తయినా తమ అనుబంధం చెరిగిపోలేదని, కష్టాల్లో ఉన్న తోటి మిత్రురాలికి ఆసరాగా నిలిచి నిరూపించారు గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని పాఠశాలకు చెందిన 2005-06 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు నిజమైన స్నేహానికి నిదర్శనంగా నిలిచారు.?తమతో కలిసి పదో తరగతి వరకు చదివిన మర్రి శ్రీదేవి, దిర్శించర్ల గ్రామానికి చెందిన పంగ సైదులును వివాహం చేసుకున్నారు. ఇటీవల భర్త సైదులు అనుకోకుండా అకాల మరణం చెందడంతో, శ్రీదేవి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఈ విషాద వార్త తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు తక్షణమే స్పందించారు.?బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, తామున్నామనే భరోసా ఇచ్చారు. స్నేహితులంతా కలిసి రూ. 22,500 విరాళంగా సేకరించారు. ఆ మొత్తాన్ని శ్రీదేవి కూతురి పేరు మీద బ్యాంకులో శాశ్వత డిపాజిట్ చేసి, ఆ పత్రాలను ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టా అశోక్, నకరికంటి రవి ముఖ్య భూమిక పోషించారు.

**?కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు:**
కష్టసమయంలో తనకు అండగా నిలిచి, పిల్లల భవిష్యత్తుకు భరోసానిచ్చిన చిన్ననాటి మిత్రులకు శ్రీదేవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆర్థిక సాయాన్ని తన పిల్లల చదువుల అవసరాలకు ఉపయోగిస్తానని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న



మిత్రురాలిని ఆదుకున్న పూర్వ విద్యార్థుల ఉదారతను గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు శ్లాఘించారు.

# చేలకు అడవి పందుల బెడద రైతుల ఆందోళన



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 9):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామానికి చెందిన రైతు ఇస్లావత్ శంకర్ సాగు చేసిన పత్తి పంటను పందులు పూర్తిగా ధ్వంసం చేయడంతో దాదాపు నాలుగు లక్షల మేర పంట నష్టం వాటిల్లింది పంట చేతికందే సమయంలో పందుల దాడితో తీవ్రంగా నష్టం జరిగిందని రైతు కన్నీరు మున్నీరయ్యాడు. అటవీశాఖ అధికారులు అడవి పందుల నివారణకు చర్యలు చేపట్టి తమకు పంట నష్టపరిహారం అందించాలని, అధికారులను బాధితుడు శంకర్ వేడుకుంటున్నాడు.

# మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల కేంద్రంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాకారుల (కబడ్డీ,వాలీబాల్, ఖో ..ఖో...) ఎంపిక స్థానిక జి.ప.ఉ.పా. ఆత్మకూరు(ఎం) నందు నిర్వహించడం జరిగినది. ఎంపిక అయిన మండల జట్లను జిల్లాస్థాయికి పంపడం జరుగుతున్నదని మండల విద్యాధికారి పి.వెంకట రామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ మక్సూద్ అలీ, పి.డి.లు ఇందిరా ప్రియ,రవీందర్,రామ అంజమ్మ,స్వప్న,అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీశైలం బ్యారేజ్ నుంచి 32,300 క్యూసెక్కుల నీరు విడుదల



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 9):**
శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా మంగళవారం నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు32,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పోతిరెడ్డిపాడు కు 8000 క్యూసెక్కుల నీరు, వెలిగొండ కు 3500 క్యూసెక్కుల నీరు, హెచ్ ఎన్ ఎస్ ఎస్ కు, 3,600 క్యూసెక్కుల నీరు, కల్వకుర్తికి 2,400 క్యూసెక్కుల నీరు, సరఫరా చేసినట్లు తెలిపారు. ముచ్చుమరి కేసీ కెనాల్ కు720 క్యూసెక్కుల నీరు వదళంగా, విద్యుత్ ఉత్పత్తికి 13, 908 క్యూసెక్కుల నీరు, నీటి ఆవిరికి152 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయం

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 09**
కాళోజీ గారి జయంతి వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కాళోజీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించరు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ భాషా పరిరక్షణకు కాళోజీ గారు విశేషంగా కృషి చేయడంతో పాటు, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని నింపిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు.తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ ప్రాంతంలోని కవులు, రచయితలకు ఆయన ఒక దార్శనికుడిగా, స్ఫూర్తిదాతగా నిలిచారని పేర్కొన్నారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్తో సత్కరించబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలు, స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్, సురేష్,రమేష్ సి.ఐ మధుకర్, మొగిలి, శ్రీలత, అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, ఆర్.ఎస్.ఐ లు , కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశంలో మొబైల్ ఫోన్‌పైనే వ్యవసాయ అధికారిణీ దృష్టి

## సమస్యలపై సర్పంచుల చర్చ.. అధికారి మాత్రం ఫోన్‌లో బిజీ



**సిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో**
హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలను సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు, వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చ కొనసాగింది. అయితే సమావేశం ప్రారంభమైనప్పటి నుంచి హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి సమావేశంపై దృష్టి సారించకుండా మొబైల్ ఫోన్ చూస్తూ ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు గ్రామాల సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువస్తుండగా, మరోవైపు సంబంధిత శాఖకు చెందిన అధికారి మొబైల్ ఫోన్‌లో నిమగ్నమై ఉండటం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సర్వసభ్య సమావేశం అంటే గ్రామాల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అధికారుల నుంచి సమాధానాలు, చర్యలు తీసుకునే వేదిక. అలాంటి సమావేశాల్లో అధికారులు పూర్తి స్థాయిలో పాల్గొని ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను గమనించి, అవసరమైన చర్యలకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయాల్సిన బాధ్యత ఉంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ అధికారి సమావేశంలో మొబైల్ ఫోన్ చూస్తూ ఉండటం పట్ల ఉన్నతాధికారులు దృష్టి సారించి, భవిష్యత్తులో సర్వసభ్య సమావేశాల్లో అధికారులు పూర్తి స్థాయిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గీతంలో శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 9 :**
తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఫాసిజం వ్యతిరేక పోరాట యోధుడు, రాజకీయ కార్యకర్త శ్రీ కాళోజీ నారాయణ రావు 112వ జయంతిని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. 'ప్రజా కవి'గా సుపరిచితులైన కాళోజీ నారాయణరావు (9 సెప్టెంబర్ 1914 -- 13 నవంబర్ 2002) జయంతిని తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ భాషా దినోత్సవం'గా ప్రకటించింది. ఈ సందర్భంగా, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు ఆయన విగ్రహానికి పూలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ గొప్ప కవికి నివాళులర్పించారు.

# భారత్‌కు అసాధారణ మేధో సామర్థ్యం

## ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చిన సీనియర్ సైంటిస్ట్ ప్రొఫెసర్ యజ్ఞనారాయణ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 9 :**
ఈరోజు మనం వాడుతున్న మొబైల్ ఫోన్ల పరిజ్ఞానానికి నాంది పలికింది భారతీయ శాస్త్రవేత్తలేనని, మన దేశానికి అసాధారణమైన మేధో సామర్థ్యం ఉందని, దానిని విద్యార్థులు, యువ పరిశోధకులు ముందుకు తీసుకెళ్లాలని ఐఐటీ మద్రాసు పూర్వ ఆచార్యుడు, ట్రిబుల్ ఐటీ హైదరాబాదులో ఐఎన్ఎస్ఏ సీనియర్ సైంటిస్ట్ ప్రొఫెసర్ బి.యజ్ఞనారాయణ కోరారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'మాట్లాడటం వంటి సహజ సంకేతాలను ప్రాసెస్ చేయడంలో సవాళ్లు' అనే అంశంపై ఆయన విశిష్ట ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం నిర్వహించింది. తన విశ్లేషణాత్మక ఉపన్యాసంలో, ప్రొఫెసర్ యజ్ఞనారాయణ సిగ్నల్ ప్రాసెసింగ్, స్పీచ్ సిగ్నల్ ప్రాసెసింగ్, కంప్యూటర్ విజన్, న్యూరల్ నెట్ వర్కులు, డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ (డీఎస్పీ)లలోని కీలక పరిణామాలు, సవాళ్ల గురించి చర్చించారు. మానవ జీవితంలో మాటల ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, మొబైల్ ఫోన్ల విస్తృత వినియోగం మాటల ద్వారా సంభాషించే సామర్థ్యంతో దగ్గరి సంబంధం కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. స్పీచ్ కంప్రెషర్, లీనియర్ ప్రిడిక్టివ్ కోడింగ్ (ఎల్పీసీ)లో బిష్ణు ఎస్. అటల్, స్పీచ్ రికగ్నిషన్ లో డి.రాజ్ రెడ్డి వంటి పరిశోధకుల మార్గదర్శక కృషిని గుర్తుచేసుకుంటూ, ఈ రంగంలో భారతీయ సంతతికి చెందిన శాస్త్రవేత్తలు చేసిన గణనీయమైన కృషిని ప్రొఫెసర్ యజ్ఞనారాయణ నొక్కి చెప్పారు. దానిని కొనసాగించాలని ఆయన కోరారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎంలు), జెనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను కూడా ఆయన పరిశీలించారు. వాటి సామర్థ్యాలు ప్రాథమికంగా డేటా ప్రాతినిధ్య నాణ్యతపై ఆధారపడి ఉంటాయన్నారు. ప్రస్తుత ఏఐ వ్యవస్థలతో ముడిపడి ఉన్న పరిమితులు, సవాళ్లను ఆయన హైలైట్ చేశారు. భవిష్యత్ పరిశోధనలకు ఆశాజనకమైన రంగాలుగా స్పీచ్, సహజ భాషా ప్రాసెసింగ్ ను అన్వేషించమని విద్యార్థులను ప్రోత్సహించారు. స్పీచ్ ప్రాసెసింగ్, స్పీచ్ సిగ్నల్ ప్రాసెసింగ్ మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ, ప్రొఫెసర్ యజ్ఞనారాయణ మానవ స్పీచ్ ప్రాసెసింగ్ లో జ్ఞానం, సందర్భం, ఎంపిక చేసిన శ్రద్ధ ఉంటాయని, అయితే స్పీచ్ సిగ్నల్ ప్రాసెసింగ్ డీఎస్పీ టెక్నిక్ లను ఉపయోగించి మెషిన్ ఆధారిత విశ్లేషణ, ప్రాతినిధ్యంపై దృష్టి పెడుతుందని వివరించారు. సహజ సంకేతాలను అర్థం చేసుకోవడానికి వాటి డైనమిక్, పునరావృతం కాని, సంక్లిష్ట లక్షణాలపై



లోతైన పరిశోధన అవసరమన్నారు. తన ఉపన్యాసాన్ని ముగిస్తూ, ఏఐ నమూనాల సంక్లిష్టతను తగ్గించడానికి సహజ సంకేతాలను సూచించే మెరుగైన మార్గాలను అభివృద్ధి చేయాలని ప్రొఫెసర్ యజ్ఞనారాయణ పరిశోధకులకు పిలుపునిచ్చారు. సహజ సంకేతాలను ఎంత లోతుగా అన్వేషిస్తే, వాటి సంక్లి ష్టత గురించి అంతగా తెలుసుకోవచ్చని చెబుతూ, విద్యార్థులు జిజ్ఞాస, పట్టుదలతో పరిశోధనను చేపట్టాలని ఆయన ప్రోత్సహించారు. తొలుత, కార్యక్రమ నిర్వాహకురాలు ప్రొఫెసర్ టి.మాధవి విశిష్ట అతిథిని పరిచేయం చేసి, స్వాగతించారు. ఈ సందర్భంగా కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్.ఎం. అతిథిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం.మరియదాసు దీనిని సమన్వయం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లిలో సుఖప్రసవం మగబిడ్డకు జన్మనిచ్చిన స్వాతి



**గరిడేపల్లి: సెప్టెంబర్ 9: మీడియా టుడే:**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఒక మహిళ సాధారణ ప్రసవం ద్వారా మగబిడ్డకు జన్మనిచ్చారు. వైద్యులు డాక్టర్ సంతోష్ కుమార్, పారిచారిక (స్టాఫ్ నర్స్) యశోద పర్యవేక్షణలో ఈ ప్రసవం విజయవంతంగా జరిగింది.?రేగుల గడ్డ తండాకు చెందిన జాటోతు స్వాతి (భర్త చిన్ను)కు ఉదయం 11:35 గంటలకు రెండవ కాన్పు జరిగింది. ఆమె 2.5 కిలో గ్రాముల బరువున్న మగశిశువుకు జన్మనిచ్చారు. బిడ్డ పుట్టిన వెంటనే వేయాల్సిన రోగనిరోధక టీకాలను సిబ్బంది అందజేశారు. అనంతరం నవజాత శిశువుకు తొలిపాలు (ముర్రుపాలు) పట్టించారు. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.?ఈ కార్యక్రమంలో సంఘు ఆరోగ్య అధికారి (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్) బొల్లెపల్లి భాస్కరరాజు, ప్రజారోగ్య పరిచారిక ( పి హెచ్,ఎన్ ) రంగమ్మ, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ( ఎం, ఎల్, హెచ్, పి) అశోక్, ఆయా నరసమ్మ పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనమా పశువుల కొట్టమా

## - మున్సిపల్ వాహనాలు, పశువులు, సామగ్రికి అడ్డాగా మార్చారంటూ దళిత సంఘాల ఆగ్రహం



**నిర్మల్, సెప్టెంబర్ 09**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనం నిర్వహణపై దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవనాన్ని పశువుల కొట్టంలా, గోదాంలా మార్చారని ఆరోపిస్తూ మంగళవారం భవనాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. భవనాన్ని తక్షణమే శుభ్రపరిచి, వినియోగానికి అనుకూలంగా తీర్చిదిద్దాలని అధికారులను డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ.. పట్టణంలోని రోడ్లపై సంచరించే పశువులను పట్టుకొచ్చి అంబేద్కర్ భవనం ఆవరణలో ఉంచుతున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీకి చెందిన చెత్త తరలింపు ట్రాక్టర్లు, జేసీబీలు, ఇతర వాహనాలను కూడా భవనం ఆవరణలో పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. కోతులను పట్టే సిబ్బందికి అక్కడే నివాసం ఏర్పాటు చేశారని, బతుకమ్మ చీరల సంచులు, వికలాంగులకు సంబంధించిన ట్రైసైకిళ్లు, ఇతర సామగ్రిని భవనంలోని గదుల్లో ఉంచి గోదాంలా మార్చారని పేర్కొన్నారు.అంబేద్కర్ భవనం కిటికీలు, తలుపులు దెబ్బతింటున్నాయని, మరుగుదొడ్లు, మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉన్నాయని నాయకులు తెలిపారు. భవనం చుట్టూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు పేరుకుపోయాయని, భవనం వెనుక ఉన్న స్థలాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. భవనంలో ఇప్పటికీ కుర్చీలు సక్రమంగా ఏర్పాటు చేయలేదని, మైక్, సౌండ్ సిస్టంలో సమస్యలు ఉన్నా మరమ్మతులు చేయడం లేదని విమర్శించారు.అంబేద్కర్ భవనం కోసం దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గతంలో రిలే నిరాహార దీక్షలు, వివిధ మండలాల నుంచి పాదయాత్రలు నిర్వహించి ప్రభుత్వాల దృష్టికి సమస్యను తీసుకెళ్లామని నాయకులు గుర్తుచేశారు. సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన భవనం 2022లో ప్రారంభమైందని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి, వివిధ సభలు, సమావేశాలు నిర్వహించేందుకు ఉపయోగపడాల్సిన భవనం ప్రస్తుతం పలు సమస్యలకు నిలయంగా మారడం బాధాకరమన్నారు.అంబేద్కర్ భవనం ఆవరణ నుంచి పశువులను, మున్సిపల్ వాహనాలను తొలగించాలని, బతుకమ్మ చీరలు, ట్రైసైకిళ్లు, ఇతర సామగ్రిని తరలించాలని నాయకులు డిమాండ్ చేశారు. భవనాన్ని కబ్జాల నుంచి కాపాడడంతో పాటు లోపల, బయట సుందరీకరణ చేపట్టి పరిశుభ్రంగా మార్చి దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీకి లేదా సాంఘిక సంక్షేమ శాఖకు అప్పగించాలని కోరారు. వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించకపోతే దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అంబేద్కర్ భవనం సమస్యల పరిష్కారం కోసం మంగళవారం అధికారులకు వినతిపత్రం అందించేందుకు వెళ్లగా వారు అందుబాటులో లేకపోవడంతో సెప్టెంబర్ 9 బుధవారం ఉదయం 11 గంటలకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లాలోని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొంత మురళీధర్, మాల మహానాడు జిల్లా నాయకులు ఎలుమల రాజేశ్వర్, జైల లింగం, సాద ప్రవీణ్, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ వార్డులో రూ. 5 లక్షల అంచనా వ్యయంతో విద్యుత్ పనులు



**సూర్యాపేట / హుజుర్ నగర్, సెప్టెంబర్ 09. మీడియా టుడే :**
హుజుర్ నగర్ మున్సిపాలిటీ లో 25వ వార్డులో అభివృద్ధి వెలుగులు.
గౌరవ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం మరియు ఆశీస్సులతో రూ.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు మరియు వీధి దీపాల పనులను ఈరోజు ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల పాలన విజయ వంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఈ పనులు ప్రారంభించడం జరిగిందని, మంత్రి ఉత్తమ్ చొరవతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నూతన లైన్లతో పాటుగా 25వ వార్డులో చీకటి సమస్య తొలగిపోయి, రాత్రి వేళల్లో ప్రజలు సురక్షితంగా సంచరించడానికి మిడిల్ పోల్స్ ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ విద్యుత్ పనులు ఎంతో ఉపయోగపడతాయని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రామ్ ప్రసాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 25వ వార్డు కౌన్సిలర్ శ్రీ కోతి సంపత్ రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, కౌన్సిలర్లు చెనగాని సైదులు, జక్కుల మల్లయ్య, వల్లపుదాసు కృష్ణ, నందిగామ సైదులు, దగ్గుబాటి కవిత బాబు రావు, కోలా ఉదయ భాను, సావిత్రి ప్రవీణ్, బద్రమ్మ రమేష్, సుజాత చంటి, స్థానిక నాయకులు ఓర్సు వెంకన్న, తోట ఉపేందర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఇట్టి నిధుల కేటాయింపులో సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు.

# ముక్కోటి నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు పూర్తి చేయాలి

## - శ్రీరామనవమి నాటికి ఆలయ అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలి: ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం,సెప్టెంబర్ 9(మీడియా టుడే):**
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు పూర్తిచేయాలని సూచించారు.బుధవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కొన సాగుతున్న వివిధ అభివృద్ధి, పునరుద్ధరణ పనులను పీవో బి.రాహుల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయం, మాడవీధులు, ఆలయ పరిసరాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సూచనలు, దేవస్థానం ఆగమశాస్త్ర పండితుల సూచనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని అన్నారు. అగ్రిమెంట్‌లో పేర్కొన్న గడువుకు ముందుగానే పనులు పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్టర్లు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమి ఉత్సవాల నాటికి ఆలయానికి సంబంధించిన అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యేలా




చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే 2027 జూన్--జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని గోదావరి పరివాహక ప్రాంతం లోని ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి పనులను పుష్కరాల ప్రారంభానికి ముందే పూర్తిచేసి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్‌రావు, ఐటీడీఏ ఈఈ మధుకర్, దేవస్థానం డీఈ రవీందర్‌రావు, ఆర్కిటెక్ట్‌లు, సంబంధిత అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# మల్లంపల్లి(ములుగు) కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు

**మల్లంపల్లి, సెప్టెంబర్ 9:( మీడియా టుడే)**



ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు అన్నారు.కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సమస్యలను తన రచనలు, కవితల ద్వారా సమాజం దృష్టికి తీసుకువచ్చిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని అన్నారు. సామాన్య ప్రజల పక్షాన నిలిచి, అన్యాయం, అక్రమాలు, అణచివేతకు వ్యతిరేకంగా తన కలాన్ని అక్షరాయుధంగా మలిచారని పేర్కొన్నారు.తెలంగాణ భాష, యాస, సంస్కృతిపై కాళోజీకి ఉన్న అభిమానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని గోల్కొండ రాజు అన్నారు. ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం సముచిత గౌరవమని తెలిపారు.మల్లంపల్లి ప్రాంత ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం కూడా ప్రజా ఉద్యమాల ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కాళోజీ స్ఫూర్తితో ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కాళోజీ చూపిన ప్రజా చైతన్య మార్గాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలన

# అందరూ లక్ష్యసాధనకు కృషి చేయాలి



**నడిగూడెం, సెప్టెంబర్ 09(మీడియా టుడే)-:**
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధనకు కృషి చేయాలన్నారు. పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ లో ఓపెన్ - హార్ట్ సర్జరీ అవసరం లేకుండా ఇన్వాసివ్ మిట్రాక్లిప్ ప్రొసీజర్ ద్వారా అరుదైన శాస్త్ర చికిత్స




**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**
ఖమ్మం : యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ డాక్టర్ కళా జితేందర్ జైన్ మాట్లాడుతూ గుండె ఊపిరితిత్తుల సమస్యలతో అత్యంత విషమ స్థితిలో ఉన్న 60 ఏళ్ల పేషేంట్‌కు , యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ మరియు పల్మోనాలజీ బృందాలు విజయవంతంగా 'మినిమల్లీ ఇన్వాసివ్ మిట్రాక్లిప్' ప్రొసీజర్‌ను చేసి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించాయి . ఆ పేషేంట్ దాదాపు మూడు వారాలుగా వెంటిలేటర్ సపోర్ట్‌పై ఉన్నారు . అంతేకాకుండా , తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ (ఎం ఆర్- గుండె కవాటం సమస్య)తో బాధపడుతున్నారు . దీనివల్ల ఆయనకు పదే పదే హార్ట్ ఫెయిల్యూర్ సమస్య ఎదురైంది . పేషేంట్ గుండెలోని మిట్రల్ వాల్వ్ సరిగ్గా మూసుకోకపోవడం వల్ల , రక్తం వెనక్కి ప్రవహించి గుండెపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది . పేషేంట్ యొక్క విషమ పరిస్థితి , ఊపిరితిత్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని , డాక్టర్లు మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిని ఎంచుకున్నారు . ఓపెన్ - హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే మిట్రల్ రిగర్గిటేషన్‌ను తగ్గించే ఈ 'మిట్రాక్లిప్' ప్రొసీజర్‌ను కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళా జితేందర్ జైన్ మరియు కార్డియాలజీ బృందం, సీనియర్ కన్సల్టెంట్ (క్లినికల్ ఉ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ) డాక్టర్ వి.నాగార్జున మాటూరు మరియు క్రిటికల్ కేర్ బృందంతో సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తి చేశారు . పేషేంట్ పరిస్థితి చాలా విషమంగా ఉండటం , తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ , ఊపిరితిత్తుల సమస్యలు ఉండటం ,అలాగే కొన్ని వారాల పాటు వెంటిలేటర్ పైనే ఉండటం వల్ల ఇది చాలా సవాలుతో కూడుకున్న కేసు . ఇలాంటి హై - రిస్క్ పేషేంట్లకు , సాధారణ ఓపెన్ - హార్ట్ సర్జరీకి బదులుగా మిట్రాక్లిప్ లాంటి మినిమల్లీ ఇన్వేసివ్ విధానం ఒక మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది . ఈ ప్రొసీజర్ విజయవంతం కావడంతో పేషేంట్ గుండె పరిస్థితి మెరుగుపడింది . అలాగే పెద్ద సర్జరీ వల్ల వచ్చే ప్రమాదాలను నివారించి , పేషేంట్ త్వరగా కోలుకునేలా చేయగలిగాము, అని అన్నారు . ఈ ప్రొసీజర్ తర్వాత , పేషేంట్ ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. చికిత్స జరిగిన కేవలం నాలుగు రోజులకే పేషెంట్ ని హాస్పిటల్ నుండి విజయవంతంగా డిశ్చార్జ్ చేశారు. యశోద హాస్పిటల్స్ యొక్క మల్టీడిసిప్లినరీ విధానం , అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సామర్థ్యాలు , అలాగే కార్డియాక్, పల్మనరీ మరియు క్రిటికల్ కేర్ విభాగాల సమన్వయంతో అత్యంత సంక్లిష్టమైన ,హై-రిస్క్ గుండె పేషేంట్లకు సైతం మెరుగైన చికిత్స అందించగల సత్తాకు ఈ విజయమే ఒక నిదర్శనం అని అన్నారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ప్రతి నెల 2వ - 4వ బుధవారాలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్స్ డి.బాలరాజు ,డి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఉస్మానియా వర్సిటీ నుంచి రాథోడ్ గణేష్‌కు డాక్టరేట్




**తానూర్ సెప్టెంబర్ 09 మీడియా టుడే ప్రతినిధి** - తానూర్ మండలం బెల్ తరోడ గ్రామానికి చెందిన విజేత హైస్కూల్ ప్రిన్సిపాల్‌కు అరుదైన గౌరవం.నిర్మల్ జిల్లా తానూర్ మండలం బెల్ తరోడ గ్రామానికి చెందిన విజేత హైస్కూల్ ప్రిన్సిపాల్ రాథోడ్ గణేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా సాధించారు. హిందీ సాహిత్యంలో మానవీయ విలువ లు మానవత్వం అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ పట్టా లభించింది .ఉస్మానియా విశ్వవిద్యాలయ ఠాగూర్ ఆడిటోరి యంలో మంగళవారం నిర్వహించిన 85వ స్నాతకోత్సవ కన్వొకేషన్ కార్యక్రమంలో రాథోడ్ గణేష్ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శు క్లా భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎం ఎల్లా ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగురం తదితరులు హాజరయ్యారు విద్యాబోధనతో పాటు పరిశోధనా రంగంలోనూ రాథోడ్ గణేష్ చేసిన కృషికి ఈ డాక్టరేట్ గుర్తింపుగా నిలిచింది. హిందీ సాహిత్యంలో మానవీయ విలువలు, మానవత్వం వంటి అంశాలపై ఆయన చేసిన పరిశోధనకు విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసింది.ఈ సందర్భంగా రాథోడ్ గణేష్‌ను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు అభినందించారు విద్యారంగంలో సేవలందిస్తూ పరిశోధనలోనూ రాణించి డాక్టరేట్ సాధించడం బెల్తరోడ గ్రామానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ చొరవతో గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు నీటి విడుదల

**నిజామాబాదు సెప్టెంబర్ 9 (మీడియా టుడే ప్రతినిధి):**
గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు నీటి విడుదలకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్ట్‌కు నీటిని విడుదల చేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.అసెంబ్లీ విరామ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసిన మహేష్ కుమార్ గౌడ్, గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను వివరించారు. ప్రస్తుత సాగు పరిస్థితులు, రైతుల అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు.మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రాజెక్ట్‌కు నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు నీటి విడుదలకు మార్గం సుగమమైంది. ప్రాజెక్ట్‌కు నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి లభ్యత మెరుగుపడి, పంటలకు ఎంతో ప్రయోజనం



చేకూరనుంది. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న మహేష్ కుమార్ గౌడ్‌కు రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## నిరుద్యోగ యువతకు కలెక్టర్ భవేష్ మిశ్రా పిలుపు

## పోలీస్ ఉద్యోగార్థుల ప్రీ రిక్రూట్ మెంట్ శిక్షణ శిబిరం సందర్శన




**నిజామాబాదు సెప్టెంబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి):**
: పోలీసు శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన దృష్ట్యా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. పోలీస్ శాఖలో ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో సుమారు 200 మందిని ఎంపిక చేసి, జిల్లా యంత్రాంగం తోడ్పాటుతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేశారు. ఉద్యోగార్థులకు భోజన వసతిని సమకూరుస్తూ రెండు నెలల పాటు నిష్ణాతులచే థియరీ, దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చాటేలా శిక్షణ అందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన భాగ్యకిరణ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు , నిపుణులచే అభ్యర్థులకు మెళకువలు నేర్పిస్తూ, అన్ని విధాలుగా సన్నద్ధం చేసేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో కొనసాగుతున్న ప్రీ రిక్రూట్ మెంట్ శిక్షణ శిబిరాన్ని పోలీస్ కమిషనర్ పి.ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా అభ్యర్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. రీజనింగ్ ఎబిలిటీ, ఆంగ్లం, గణితం అంశాలలో ఎక్కువ మార్కులు సాధించడానికి పాటించాల్సిన పద్ధతుల గురించి మెళకువలు తెలియజేశారు. ఉద్యోగార్థులకు తానే స్వయంగా నైపుణ్య సామర్థ్య పరీక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో ఏకాగ్రత, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తేనే కొలువు సాధించగల్గుతారని సూచించారు. గమ్యాన్ని చేరుకునే వరకు నిరంతర ప్రయత్నాన్ని కొనసాగిస్తూ ధృడ సంకల్పంతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. ప్రపంచంలో అసాధ్యం అన్నది ఏదీ లేదని, సరైన ప్రణాళిక, కష్టపడే తత్వం, సానుకూల దృక్పథంతో కూడిన కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఉద్యోగార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందింపజేశారు. రెండు నెలల పాటు సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, ముందస్తు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అంకితభావం, పట్టుదల, ఏకాగ్రతతో చదువుతూ ఉచిత శిక్షణ తరగతులను కొలువుల సాధనకు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు. అనవసర భయాలను విడనాడి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించ ుకోవాలని, నిరంతర సాధన ద్వారా పోలీస్ రిక్రూట్ మెంట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, హైదరాబాద్ లో అందించే కోచింగ్ కు ఏమాత్రం తక్కువ కాకుండా మరింత మెరుగైన మెటీరియల్ తో పాటు, నిష్ణాతులైన ఫ్యాకల్టీచే స్థానికంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయించామని చెప్పారు. ప్రీ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అన్ని విధాలుగా తోడ్పాటును అందించారని జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. అర్హత కలిగిన సమర్థవంతులైన అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలను సాధించి, ప్రజలకు సేవలందించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీని ప్రాధాన్యతను అభ్యర్థులు గుర్తెరగాలని, క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, నిరంతర సాధన చేయాలని సీ.పీ సూచించారు. రెండు నెలల పాటు వినోదాలు, వేడుకలకు దూరంగా ఉండి, ఏకాగ్రతతో కృషి చేస్తే పోలీస్ శాఖలో చేరాలనే కలను సాకారం చేసుకోగల్గుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, భాగ్యకిరణ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్య కిరణ్, నిజామాబాద్ ఏ.సీ.పి ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు

**నిజామాబాదు సెప్టెంబర్ 9 (మీడియా టుడే ప్రతినిధి):**
: ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ భుజంగరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని, కాళోజీ ఆలోచనా విధానాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సామాజిక సమస్యలపై కాళోజీ నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించేవారని అన్నారు. విద్యార్థి దశ నుండే నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడు కాళోజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమములో డీఆర్ఓ గీత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి,



జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వామ్మో.. గ్రామ సింహాలు!

## రోడ్డుపై నడవాలంటే జంకుతున్న ప్రజలు

**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09(మీడియా టుడే)**
: జిల్లా కేంద్రంలోని పైకాజీ నగర్‌లో వీధికుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా గుంపులుగా కుక్కలు సంచరిస్తుండటంతో రోడ్డుపై నడవాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఏ సమయంలో కుక్కలు దాడి చేస్తాయోనని చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధికుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడదను నియంత్రించి, ప్రజలకు భద్రత కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## నిజామాబాద్ జీజీహెచ్‌లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 09.**

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పద్మ విభూషణ్ డా. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎల్.రాములు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాళోజీ నారాయణరావు గారు కీలక పాత్ర పోషించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాకవి అని కొనియాడారు.తన రచనలు,కవితల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారని తెలిపారు.కాళోజీ గారి రచనల్లో తెలంగాణ ప్రజల జీవన విధానం, యాస,భాష ప్రతిబింబించాయని పేర్కొన్నారు.ఆయన సేవలకు గుర్తింపుగా కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆయన పేరుతో కొనసాగుతోందని పేర్కొన్నారు.కాళోజీ నారాయణరావు గారి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూపరింటెండెంట్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్యులగూడెంలో అంగన్వాడి నూతన భవన శంకుస్థాపన



**చిలుకూరు :-సెప్టెంబర్ 9 (మీడియా టుడే )**

చిలుకూరు మండల పరిధిలోని ఆచార్యుల గూడెంలో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం మరియు స్థల దాతలు మహాదాత శ్రీ మైలారిశెట్టి చిన్న యలమందయ్య , ధర్మపత్ని శ్రీమతి జానకమ్మ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ యొక్క భవనా నికి 200 వందల గజాలు స్థలాన్ని దాతలుగా ఇచ్చినటువంటి చిన్నల మల్లయ్య జానకమ్మ లను అభినందించారు ఉదారంగా దానం చేయడం అభినందనీయం.వారి మహాదాన గుణానికి, సేవా స్ఫూర్తికి హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ స్థలంలో నేడు నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన జరగడం గ్రామ ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయం.స్థలం దానం ఒక ఆస్తి దానం కాదు...ఎందరో చిన్నారుల భవిష్యత్తుకు వెలుగునిచ్చే మహాదానం అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ, ఉపసర్పంచ్ నేమ్మాది వీరబాబు , 1వ వార్డు మెంబర్ అలవాల భాస్కర్, 3వ వార్డు మెంబర్ చింతరెడ్డి లక్ష్మారెడ్డి , 5వ వార్డు మెంబర్ వంగూరి కనకరత్నం సూర్యశ్రీ, 8వ వార్డు మెంబర్ బొడ్డుపల్లి ధనలక్ష్మి లక్ష్మీనారాయణ , అంగన్వాడి సూపర్వైజర్ పొన్నం ఉపేంద్ర , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు , టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గట్టు వీరయ్య , గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికి వదిలి బూతులతో కాలయాపన సిగ్గుచేటు

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు**



**మోతే సెప్టెంబర్ (మీడియా టుడే-:)**

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన శాసనసభలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు బూతులతో దూషించుకుంటూ విలువైన సభా సమయాన్ని వృథా చేయడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు బుధవారం మోతే మండల కేంద్రంలో ఒక ప్రకటనలో అన్నారుఅసెంబ్లీ గేటు వద్ద నిరసన తెలిపిన బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత హేయమని, అదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన సంస్కారహీన వ్యాఖ్యలు కూడా ఖండనీయమని అన్నారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్య, వైద్యం వ్యాపారంగా మారడం, ఉద్యోగాల భర్తీ నామమాత్రంగా ఉండటం, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, కూలీలకు పని, కార్మికులకు కనీస వేతనాలు వంటి ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని అన్నారు.ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలు జరిపి పరిష్కారానికి కృషి చేయాలని, లేనిపక్షంలో ప్రజలు అధికార, ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని మట్టి పెల్లి సైదులు హెచ్చరించారు.

## ఎయిడ్స్ నియంత్రణలో సమన్వయంతో పనిచేయాలి

**డిఎంఎచ్ఓ డా. బి. రాజా రెడ్డి**




**వరంగల్, సెప్టెంబర్ 9 (మీడియా టుడే):**

హెచ్ ఐ వి, ఎయిడ్స్ నియంత్రణలో వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రెవెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్, ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐ సి టి సి సిబ్బంది, ఎ ఆర్ టి సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. బి. రాజా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, వరంగల్ హాజరై ఎచ్ ఐ వి/ఎయిడ్స్ నివారణ, నియంత్రణ మరియు సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం ఎచ్ ఓ డా. బి. రాజా రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది క్రమశిక్షణతో పాటు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఐ సి టి సి సిబ్బంది మరింత చురుకుగా పనిచేసి హెచ్ ఐ వి స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. క్షయ వ్యాధి ఉన్న ప్రతి వ్యక్తికి హెచ్ ఐ వి స్క్రీనింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వరంగల్ జిల్లాకు చెందిన హెచ్ ఐ వి కేసులు ఇతర ప్రాంతాల్లో నమోదు కాకుండా, కేసులను గుర్తించి సంబంధిత జిల్లాలోనే నమోదు చేసి, అవసరమైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.హై రిస్క్ ఏరియాలు, హై రిస్క్ గ్రూపులను గుర్తించి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ హెచ్ ఐ వి స్క్రీనింగ్‌ను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఎన్ జి ఓ లు ప్రజల్లో హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ఐ ఈ సి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. హెచ్ ఐ వి నిర్ధారణ అయిన వ్యక్తుల వివరాలను పూర్తి గోప్యతతో నిర్వహించాలని, వారికి అవసరమైన కౌన్సెలింగ్ చికిత్సను ఎ ఆర్ టి కేంద్రాల ద్వారా నిరంతరంగా అందించాలని సూచించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష లేకుండా, వారికి అవసరమైన వైద్య, మానసిక, సామాజిక సహకారం అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు, డి పి ఎం స్వప్న మాధురి, డేటా మేనేజర్ కమలాకర్, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు, వివిధ ఎన్ జి ఓ ల ప్రతినిధులు, ఐ సి టి సి సిబ్బంది, ఎ ఆర్ టి సిబ్బంది, ఇతర సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ భాష, సాహిత్యానికి విశిష్ట సేవలు

**- కాళోజీ ఆశయాలను భావితరాలకు అందించాలి: కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (మీడియా టుడే):**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి, సామాజిక చైతన్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా సామాజిక ఉద్యమకారుడిగా, ప్రజా చైతన్యవేత్తగా ప్రత్యేక గుర్తింపు పొందారని కలెక్టర్ అన్నారు. తెలంగాణ మాండలిక భాషలో సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ సామాన్యుల కష్టాలు, ఆశలు, ఆకాంక్షలను తన రచనల్లో ఆవిష్కరించారని తెలిపారు. అన్యాయాలు, అసమానతలపై తన రచనల ద్వారా గళమెత్తి ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించారని పేర్కొన్నారు.కాళోజీ సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్ పురస్కారం లభించడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు. ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. యువత కాళోజీ జీవితం, రచనలు, ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్రను తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణ భాషా వైభవాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. కాళోజీ చూపిన ప్రజా చైతన్య మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో



డీఆర్వో పద్మావతి, కలెక్టరేట్ ఏఓ అనంత రామకృష్ణ, సీపీఓ సునీత, ఓఎస్డీ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ తాజా వివరాలు రాజకీయ పార్టీలకు వెల్లడించాలి

**పోలింగ్ కేంద్రాల వారీగా దావాలు, అభ్యంతరాల జాబితాల అందజేత**

**జిల్లా ఎన్నికల అధికారి - జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా సెప్టెంబర్09(మీడియా టుడే)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026కు సంబంధించిన తాజా వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు వెల్లడించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో 109--ములుగు ఎస్టీ శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో చేపడుతున్న ప్రతి అంశాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ షెడ్యూల్‌ను అక్టోబర్ 19 నుంచి నవంబర్ 9 వరకు పొడిగించిన నేపథ్యంలో, సవరించిన షెడ్యూల్ ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు.సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు అందిన దావాలు, అభ్యంతరాలకు సంబంధించిన ఫారాలు--9, 10, 11 జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా అందిన దావాలు, అభ్యంతరాలు, ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, వాటి ప్రస్తుత స్థితికి సంబంధించిన వివరాలను సమావేశంలో వెల్లడించారు.నియోజకవర్గ పరిధిలోని 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి**



**ములుగు జిల్లా సెప్టెంబర్09(మీడియా టుడే)**

సెప్టెంబర్ 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు.బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో రెవెన్యూ అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భ ంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో మొదటిసారిగా నిర్వహిం చనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వేదిక, ప్రొటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికా రులు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన తాగు నీటి సౌకర్యంతోపాటు ఇతర మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు.ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో కలిసి తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ కృష్ణవేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుకను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం”

**- దేగాం సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి**



**భైంసా సెప్టెంబర్ 09 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నాను అని దేగాం గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి అన్నారు.ప్రజల తరఫున ప్రశ్నించే ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌గా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం నా బాధ్యత. ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడం ద్వారా ప్రజల గొంతును అణచివేయాలని చూడటం సరికాదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రశ్నించే గొంతులను అడ్డుకున్నంత మాత్రాన ప్రజా సమస్యలు పరిష్కారం కావు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే హక్కు ప్రతి ప్రజాప్రతినిధికి, ప్రతి పౌరుడికి ఉంది. ఆ హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వమే వాటిని హరిస్తే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజల సమస్యలపై నా పోరాటం ఆగదు. ప్రజల హక్కుల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం ప్రజల తరఫున నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటాను. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి ప్రజాప్రతినిధులకు తమ గళాన్ని వినిపించే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## నడిగూడెం కేపీఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజి జయంతి వేడుకలు



నడిగూడెం, సెప్టెంబర్ 09(మీడియా టుడే)–:
కాళోజి జయంతిని పురస్కరించుకొని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ నాయక్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు శ్రీధర్ ,నాగరాజు అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు

## తెల్లాపూర్‌లో రూ. 21 కోట్లతో ఆర్‌యూబీకి మంజూరు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 9 :**
మెదక్ పార్లమెంట్ పరిధిలోని రైల్వే సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలపై సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సమావేశమై చర్చించారు. తెల్లాపూర్--భెల్ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అయిన రూ.21 కోట్ల విలువైన రోడ్ అండర్ బ్రిడ్జి ( ఆర్ యు బి ) మంజూర అయింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. అలాగే తెల్లాపూర్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ( ఎఫ్ ఓ బి ) నిర్మాణానికి కూడా మంజూరు చేయించి, ఈ నెలాఖరుకు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పశ్చిమ హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని లింగంపల్లి వరకు వస్తున్న ప్రతి ఎంఎంటీఎస్ రైలును రామచంద్రాపురం, నాగులపల్లి వరకు పొడగించాలని జీఎం ని కోరారు. ఈ సమావేశంలో రామచంద్రాపురం 268వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎన్. నర్సింగ్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొని రైల్వే అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు.

## శ్రావణమాస మాస శివరాత్రి ప్రత్యేక పూజల్లో అడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 9**
జగిత్యాల జిల్లా పొలాస గ్రామంలో శ్రావణమాస మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆలయానికి చేరుకుని శివాలయాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నపూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, శ్రావణమాసంలో శివారాధనకు ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు. మాస శివరాత్రి సందర్భంగా మహాశివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ పరమేశ్వరుడిని ప్రార్థించినట్లు అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు.ఆలయాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను మరింత బలోపేతం చేస్తాయని అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కొత్త మోహన్, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్లు చెక్ పవర్ రద్దు చేయాలి

### కలెక్టరేట్ ముట్టడించిన 130 మంది సర్పంచులు

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 9:( మీడియా టుడే)**




ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం సర్పంచుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటం జరిగింది. జిల్లా సర్పంచుల ఫోరం కన్వీనర్ ముష్నేపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని 9 మండలాలకు చెందిన సుమారు 130 మంది సర్పంచులు ఏకతాటిపైకి వచ్చి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచులకు ఉన్న చెక్ పవర్ ను వెంటనే రద్దు చేసి గ్రామ పంచాయతీల పరిపాలనలో సర్పంచుల అధికారాలను బలోపేతం చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే సర్పంచులకు పూర్తి బాధ్యతతో పాటు తగిన అధికారాలు ఉండాలని ఫోరం స్పష్టం చేసింది. ఈ సమస్యను త్వరలో మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కుమార్ గౌడ్ తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### డిజె సౌండ్ సిస్టమ్ కు అనుమతిలేదు - డీఎస్పీ నాగేంద్ర చారి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 09**
: గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన గణేష్ మండపాల నిర్వహకులకు సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి సూచించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, కేవలం పోలీస్ అనుమతితో సౌండ్ సిస్టం అనుమతినిస్తామన్నారు. మండపాల వద్ద ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాలలో భక్తిశ్రద్ధలతో కూడిన పాటలను వేయాలని, ఇతరులకు ఇబ్బంది పెట్టే పాటలు వేయవద్దన్నారు. మండపాలలో తప్పకుండా రాత్రి వేళలో నిర్వాహకులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్యం సేవించి అల్లర్లు సృష్టింస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. నిర్వాహకులకు ఏదైనా ఇబ్బంది ఉంటే పోలీసులకు సమాచారం అందివ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వరరావు , ఇల్లంతకుంట ఎస్సై ఉపేంద్ర చారి , పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మంథనిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

### ప్రజలు సరైన సమాచారం అందించి సర్వేకు సహకరించాలి : గుర్రం శ్రీనివాస్ గౌడ్

**మంథని, సెప్టెంబర్ 09 (మీడియా టుడే):**
జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)-2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని పట్టణంలో సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శ్రీజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ శారదలను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులతో పాటు జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడు తుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి



సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివైస్ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

### - విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి.. రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం అర్ధరాత్రి చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి వేళల్లో పోలీసుల అప్రమత్తత, గస్తీ, నిఘా వ్యవస్థను పరిశీలించారు.కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న పర్యవేక్షణను ఎస్పీ పరిశీలించారు. అనుమానాస్పద కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. అప్రమత్త అధికారులు, గస్తీ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ రాత్రి వేళల్లో పోలీసుల నిఘాను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ప్రధాన రహదారులు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసుల కనిపించే విధంగా గస్తీ పెంచాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.సస్పెక్ట్, రౌడీ షీట్లను నిరంతరం సమీక్షిస్తూ సంబంధిత వ్యక్తుల కదలికలు, కార్యకలాపాలపై నిఘా కొనసాగించాలని ఎస్పీ సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్-112కు ఫోన్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

## మంథనిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

### ప్రజలు సరైన సమాచారం అందించి సర్వేకు సహకరించాలి : గుర్రం శ్రీనివాస్ గౌడ్

**మంథని, సెప్టెంబర్ 09 (మీడియా టుడే):**
జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)-2026లోభాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని పట్టణంలో సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శ్రీజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ శారదలను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులతో పాటు జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడు తుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి



సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివైస్ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండల ప్రత్యేక సమావేశం విజయవంతం




**మల్లంపల్లి, సెప్టెంబర్ 9 ( మీడియా టుడే):**
మల్లంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల ప్రత్యేక సమావేశం జరిగింది. మండల ప్రత్యేక అధికారి ఎస్. కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ములుగు ఆత్మా చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 9 గ్రామ పంచాయతీల సర్పంచులు, 25 శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి మండల ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, ప్రతి శాఖ అధికారి తమ శాఖ నివేదికను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. సర్పంచులు తమ గ్రామాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని కోరారు.సమావేశంలో పలు ప్రజా సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. మండలంలోని పెద్ద చెరువులకు దేవాదుల ప్రాజెక్టు నీటిని నింపేందుకు చర్యలు చేపట్టాలని, శ్రీనగర్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగా లేకపోవడంతో వెంటనే పైప్ లైన్ పొడిగించి బోరు వేయాలని నిర్ణయించారు. అలాగే గాన్ పల్లి, శ్రీనగర్ వద్ద జాతీయ రహదారిపై లింక్ రోడ్ల వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## వీబీజీ రామ్‌జీ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు,ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 9**

బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ కొత్తకోట మండలం రాయినిపేట గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న వీబీజీ రామ్‌జీ పనులు, తెలంగాణ జలసిరి నీటి కుంట (ఫార్మ్ పాండ్) పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నీటి కుంటల పనులను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, రైతులకు సాగునీటి లభ్యత మెరుగుపడేలా ఫారం పాండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఫారం పాండ్ పనులను నాణ్యతతో పూర్తి చేసి, వాటి ద్వారా రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.వీబీజీ రామ్‌జీ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. డి ఆర్ డి ఓ రామ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో వినీత్ తదితరులు ఉన్నారు.

## శాంతియుత నిరసనపై కాంగ్రెస్ దౌర్జన

### కాండ మా కార్యకర్తలపై దాడులు చేశారు

### కాంగ్రెస్ పార్టీ గుండాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ..

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 9 :**

రాజ్యాంగబద్ధంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రపూరితంగా తమ కార్యకర్తలపై దాడులు చేశారని.. వెంటనే ఘటనకు కారణం కాంగ్రెస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ.. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు పటాన్ చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం సాయంత్రం బిఆర్ఎస్ నాయకుల బృందం.. పటాన్ చెరు సిఐ రవీందర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాల సందర్భంగా.. బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాడిని నిరసిస్తూ.. మంగళవారం పటాన్ చెరు పట్టణంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే.. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన పేరుతో తమపై దాడికి కుట్రలు పన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో కార్యకర్తలను ఉసిగొల్పి.. తమపై దాడులకు పాల్పడేలా కుట్రలు చేశారని ఆరోపించారు. పలువురు కార్యకర్తలను రక్తం వచ్చేలా కొట్టారని వారు ఆరోపించారు. తక్షణమే పూర్తి విచారణ జరిపించి.. దాడికి కారణమైన కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పరమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేశ్



**మంథని, సెప్టెంబర్ 09 (మీడియా టుడే)**


తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ పై ఎంఎల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ లు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలనివారు వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చులకన భావన ఉందని స్పీకర్ ను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే రోజుల్లో దళితులు తగిన గుణపాఠం చెప్తారని. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంటరి రాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, సీనియర్ నాయకులు పేరావేని లింగయ్య, జంబోజు సమ్మయ్య, తోకల మల్లేష్, ఎరుకల రమేష్, పెట్టం రామస్వామి, దోరగోర్ల శ్రీనివాసు, అక్కపాక సది, ఆకుల శ్రీనివాసు, మచ్చిక దేవేందర్, మంథని శ్రీనివాస్, నాంపల్లి సతీష్, జంజర్ల సైలేందర్, రాదారపు సతీష్, కాశిపేట రాములు, పెట్టం రామస్వామి, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# సర్వే నంబర్ 97లో భూ వివాదం

### 33 అడుగుల వాగును ఆక్రమణ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.

### టిఎస్ఐసి భూముల హద్దులపై గందరగోళం

### సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ఫిర్యాదుదారులు.



**సూర్యాపేట బ్యూరో, సెప్టెంబర్ 09, (మీడియా టుడే):**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు, దాసాయిగూడెం ప్రాంతంలో ఉన్న సర్వే నంబర్ 97 భూముల విషయంలో వివాదం నెలకొంది. టిఎస్ఐసి కి సంబంధించిన భూముల సరిహద్దుల గుర్తింపు, సహజ నీటి ప్రవాహ మార్గం విషయంలో స్పష్టత లేకపోవడంతో భవిష్యత్‌లో భూ వివాదాలకు, ఆక్రమణలకు అవకాశం ఏర్పడుతోందని ఆరోపిస్తూ 18 వ వార్డు వరం తండాకు చెందిన మాలోతు జవహర్, ధరావత్ చాంపులాల్, ధారావత్ శంకర్ నాయక్ లు రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ కి (వినతిపత్రం) సమర్పించారు. ఫిర్యాదుదారులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని కేసారం రెవిన్యూ శివారు, 5 వ వార్డులోని సర్వే నంబర్ 97లో తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ూ×జ)కు సంబంధించిన భూముల హద్దులను క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వే, అధికారిక రెవెన్యూ రికార్డుల ఆధారంగా స్పష్టంగా గుర్తించాలని కోరారు. భూముల సరిహద్దులు, ప్రభుత్వ భూముల స్థితిగతులు తేల్చి, భవిష్యత్‌లో ఎలాంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**33 అడుగుల వాగు కబ్జా... 5 అడుగులలో నిర్మాణం.?**

ఇదే ప్రాంతంలో సహజసిద్ధంగా ఉన్నట్లు పేర్కొంటున్న సుమారు 33 అడుగుల వెడల్పు గల నీటి ప్రవాహ మార్గం (స్టార్మ్ వాటర్ డ్రెయిన్) విషయంలోనూ ఫిర్యాదుదారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నీటి ప్రవాహ మార్గాన్ని పూడ్చడం లేదా దాని పరిధిని కుదించడం వల్ల వర్షపు నీటి సహజ ప్రవాహానికి ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.అంతేకాకుండా, ప్రస్తుతం 33 అడుగుల మేర ఉన్నట్లు స్థానిక రైతులు పేర్కొంటున్న, వాగు స్థలాన్ని కేవలం 5 అడుగుల వెడల్పుకు పరిమితం చేసే విధంగా పనులు జరుగుతున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపించారు. వర్షాకాలంలో భారీగా నీరు వచ్చినప్పుడు ఇరుకైన మార్గం ద్వారా నీటి ప్రవాహం సజావుగా సాగకపోతే సమీప ప్రాంతాలు, రహదారులు జలమయం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**జాయింట్ సర్వే చేయాలని డిమాండ్:**

ఈ నేపథ్యంలో రెవెన్యూ, సర్వే, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కలెక్టర్‌ను కోరారు. టిఎస్ఐసి భూముల అసలు హద్దులు, సర్వే నంబర్ 97లోని భూముల స్వరూపం, సహజ నీటి ప్రవాహ మార్గం విస్తీర్ణం తదితర అంశాలను అధికారిక రికార్డులతో సరిపోల్చి స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.విచారణ, సర్వే పూర్తయ్యే వరకు వివాదాస్పద ప్రాంతంలో కొత్త నిర్మాణాలు, లేఅవుట్లు లేదా భూమి స్వరూపాన్ని మార్చే పనులకు అనుమతులు ఇవ్వకుండా చూడాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలితే స్టాప్ వర్క్ ఆర్డర్ జారీ చేసి పనులను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

**రికార్డులతోనే తేలనున్న అసలు విషయం :**

సర్వే నంబర్ 97లో ూ×జ భూముల వాస్తవ హద్దులు ఎక్కడ ఉన్నాయి? 33 అడుగుల నీటి ప్రవాహ మార్గం అధికారిక రికార్డుల్లో ఏ మేరకు నమోదై ఉంది? ప్రస్తుతం జరుగుతున్న పనులు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయా? అనే అంశాలపై అధికారిక సర్వే, రెవెన్యూ రికార్డుల పరిశీలన జరగాల్సి ఉంది. ఫిర్యాదుదారులు చేసిన ఆరోపణలు అధికారిక విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితిని వెల్లడిస్తే వివాదానికి తెరపడే అవకాశం ఉంది.

## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 9**

బుధవారం వనపర్తి పట్టణంలోని 30వ వార్డులో గల షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నూతనంగా నిర్మించిన వంటగది (కిచెన్), స్టోర్ రూమ్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నూతన భవన నిర్మాణ పనుల నాణ్యత, వినియోగంలో ఉన్న సామగ్రి తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను నిర్దేశించిన అంచనాల ప్రకారమే చేపట్టాలని, అంచనాలకు మించి అదనపు పనులు చేపట్టరాదని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన నిర్మాణాలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరో నెల రోజుల్లో భవనాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. అనంతరం వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసరాలు, వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు తదితర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాంజీరావు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజా కవి కాళోజీ నారాయణరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 9**

బుధవారం వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌తో కలిసి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం తన రచనలు, ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తన రచనల ద్వారా సామాన్య ప్రజల సమస్యలను, వారి ఆకాంక్షలను సమాజం ముందుకు తీసుకువచ్చారని పేర్కొన్నారు.కాళోజీ సాహిత్యం ప్రజల జీవితాలకు అద్దం పట్టిందని, ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని కలెక్టర్ తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగించి, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కాళోజీ నారాయణరావు చూపిన మార్గంలో ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు కృషి చేయాలని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, డి పి ఆర్ ఓ సీతారాం, బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రమీల, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సిరాజుద్దీన్, కార్మిక శాఖ అధికారి రవి, జిల్లా అధికారులు, ప్రజా సంఘాల నాయకులు గంధం నాగరాజు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నరసింహపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో

## ఘనంగా ప్రజాకవి కాలోజి నారాయణరావు జయంతి

**మునగాల సెప్టెంబర్ 9 (మీడియా టుడే-:)**

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పద్మ విభూషణ్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి . సందర్భంగా. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో. కాళోజి చిత్రపటానికి. పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా . సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. కాళోజి నారాయణరావు కర్ణాటక రాష్ట్రం రట్టిహళ్లిలో పుట్టి. హైదరాబాదు మడికొండలో స్థిరపడ్డ ప్రజాకవి కాళోజి నారాయణరావు సామాన్యుల భాషకు తెలంగాణ యాసకు విశిష్ట గుర్తింపు తెచ్చారని. అతను తెలంగాణ ప్రజల. ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడ బడతాడు అతను రాజకీయ .సాంఘిక .చైతన్యాల. సమాహారం . కవిత్వం రాసిన. ప్రజా కవి . హక్కులు అడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి. కాళోజి పుట్టుక చావులు కాకుండా . బతుకంతా తెలంగాణ కిచ్చిన. మహనీయుడు. వైతాళికులు . కాళోజీ. నిజం దమన నీతికి నిరంకుశత్వానికి. అరాచక పాలనకు వ్యతిరేకంగా . అతని కలం ఎత్తాడని.. స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడని. కాళోజి తెలుగు. ఉర్దూ .హిందీ .కన్నడ .మరాఠీ. ఇంగ్లీషు భాషల్లో. రచయితగా ప్రఖ్యాతిగాంచి. రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో దిట్ట అని .నా. గొడవ. పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై . నిర్మొహమాటంగా నిక్కచ్చిగా కటుగా స్పందిస్తూ. పాలకులపై అక్షర ఆయుధాలను సందించి . ప్రజా కవిగా కీర్తి గడించారని. అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో. ఆకుపాముల పశు వైద్యాధికారి డాక్టర్ హరిత. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య అంగనవాడి టీచర్ ఉమా. గ్రామ పెద్దలు మహిళలు యువత గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



మీడియా టుడే
గురువారం, సెప్టెంబర్ 10, 2026

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానాయకుడు కేసీఆర్


### - బీఆర్ఎస్ నాయకులు రేణుకుంట్ల సురేష్



**ములుగు, సెప్టెంబర్ 9 ( మీడియా టుడే):** దళిత కుటుంబాల ఆర్థిక స్వావలంబన కోసం ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలను 100% గ్రాంట్ కింద అందించే చారిత్రాత్మక దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చిన మహానాయకుడు కేసీఆర్ గారేనని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా దళిత నాయకులు రేణుకుంట్ల సురేష్ అన్నారు. దళితుల ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకొచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం దళిత వ్యతిరేకి అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నా కేసీఆర్ గారికి దళితుల మీద ఉన్న ప్రేమ తెలంగాణలో ఏ నాయకుడికి లేదని అన్నారు. దళితుడు ఎవరి మీదా ఆధారపడకూడదు, తన కాళ్లపై తాను నిలబడాలనే లక్ష్యంతో అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా దళితుల చేతికి ఆర్థిక బలాన్ని అందించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. దళితుల సంక్షేమానికి బాట వేసిన నాయకత్వం, ఆత్మగౌరవానికి అండగా నిలిచిన నాయకత్వం కేసీఆర్ గారిదేనని తెలిపారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలోని అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 9):**



పత్రికా ప్రకటన

| క్రమ సంఖ్య | ప్రాజెక్ట్ పేరు | | | మొత్తం |
|---|---|---|---|---|
| 01 | అచ్చంపేట | 36 | 41 | 77 |
| 02 | బల్మూర్ | 36 | 28 | 64 |
| 03 | కల్వకుర్తి | 21 | 17 | 38 |
| 04 | కొల్లాపూర్ | 22 | 12 | 34 |
| 05 | నాగర్ కర్నూల్ | 33 | 9 | 42 |
| | మొత్తం | 148 | 107 | 255 |

1, నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, బల్మూర్, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్కర్నూల్ ప్రాజెక్టుల్లో 148 అంగన్వాడీ టీచర్, 107 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2, అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. 3, సెప్టెంబర్ 7 నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మెడిసిన్‌లో మెరిసిన చిమనగుంటపల్లి విద్యార్థినులు

### 448, 417 మార్కులతో ఉచిత మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థినులు దివ్యశ్రీ, లీనా మధురకు ఘన సన్మానం



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి సెప్టెంబర్ 9**

పేద కుటుంబాల నుంచి వచ్చి ప్రతిభ చాటడం అభినందనీయం: లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినులు దివ్యశ్రీ, లీనా మధుర వైద్య విద్యలో సీట్లు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ ధర్మశాస్త్రి కూతురు దివ్యశ్రీ 448 మార్కులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పానుగంటి రాము కూతురు లీనా మధుర 417 మార్కులు సాధించి ఫ్రీ మెడికల్ సీట్లు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని విద్యార్థినులను ఘనంగా సన్మానించి అభినందించారు. పేద కుటుంబాల నుంచి వచ్చి కష్టపడి చదివి వైద్య విద్యలో సీట్లు సాధించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. విద్యార్థినులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి వైద్యులుగా ఎదిగి, ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. భవంతు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, రమేష్ నాయక్, విష్ణు గౌడ్, ఆటో రాము, సత్యనారాయణ చారి, నాగేష్ తదితరులు పాల్గొని దివ్యశ్రీ, లీనా మధురలను అభినందించారు.

# ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్



**చిలుకూరు:-సెప్టెంబర్ 9 (మీడియా టుడే )**

తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుంటూ తెలంగాణ ఉద్యమంలో తాను చేసినటువంటి సేవలను స్మరిస్తూ తెలంగాణ భాష సాహిత్యం సాంస్కృతి గొప్పదనాన్ని చాటి చెప్పిన మహనీయుడి గొప్పతనాన్ని వివరిస్తూ జయంతి వేడుకలు నిర్వహించారు తెలంగాణ ఉద్యమంలో ఒక ప్రజాకవిగా ఎంతోమంది మేధావులలో విద్యార్థులలో ఉద్యోగులలో ఉద్యమకారులలో తన మాటలతో తన చేతి రాతలతో ఎంతో స్ఫూర్తినింపాడని." ఒక్క అక్షర రూపం దాల్చిన సిరా చుక్క కోటి మెదడులకు కదలిక""పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది " "అన్య భాషలు నేర్చు ఆంధ్రము రాదంటూ చలించు ఆంధ్రుడా చావవెందుకురా " ఇలాంటి గొప్ప గొప్ప నినాదాలతో తెలంగాణ ఉద్యమంలో ఎంతోమందికి పూర్తి నింపాడు అదేవిధంగా తెలంగాణ ఏర్పాటు కోసం సాగిన ఉద్యమాన్ని తన వంతు కృషి చేస్తూ ముందుకు తీసుకెళ్లిన ఉద్యమకారుడి త్యాగాన్ని స్మరిస్తూ జయంతి వేడుకలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్,ఉప సర్పంచ్ పాయిలి చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, వార్డు మెంబర్ వేమూరి కృష్ణయ్య,షేక్ హస్నా,కట్టెకోల శ్రీను, ఆలేటి వెంకటయ్య, ఆలేటి పాప,కాంపాటి అనసూర్య తదితరులు పాల్గొన్నారు

# ఎంఎల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేశ్



**మంథని, సెప్టెంబర్ 09 (మీడియా టుడే)**

తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ పై ఎంఎల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ లు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలనివారు వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చులకన భావన ఉందని స్పీకర్ ను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే రోజుల్లో దళితులు తగిన గుణపాఠం చెప్తారని. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంటరి రాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, సీనియర్ నాయకులు పేరావేని లింగయ్య, జంబోజు సమ్మయ్య, తోకల మల్లేష్, ఎరుకల రమేష్, పెట్టం రామస్వామి, దోరగొర్ల శ్రీనివాసు, అక్కపాక సది, ఆకుల శ్రీనివాసు, మచ్చిక దేవేందర్, మంథని శ్రీనివాస్, నాంపల్లి సతీష్, జంజర్ల సైలేందర్, రాదారపు సతీష్, కాశిపేట రాములు, పెట్టం రామస్వామి, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### ప్రభుత్వ, అటవీ భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 9):

నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని చెన్నారం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే పనుల పురోగతిని అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. చెన్నారం గ్రామంలో మొత్తం 76 సర్వే నంబర్ల పరిధిలో 847 ఎకరాల 20 గుంటల భూమి ఉన్నట్లు, ఇందులో 147 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు ఏడి ల్యాండ్ సర్వే గిరిధర్ కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన రీ-సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, రైతులకు సంబంధించిన భూముల రీ-సర్వే పనులను నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపడుతూ కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూనాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల పరిధిలో 70 గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించిన అనంతరం మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములకు సంబంధించిన వివరాలను ప్రత్యేకంగా పరిశీలించి, భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లు తదితర వివరాలను పక్కాగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలకు అవకాశం లేకుండా రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనపై ఆరా తీశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న పుస్తకాలను విద్యార్థులకు వినియోగంలోకి ఎందుకు తీసుకురావడం లేదని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ప్రశ్నించారు. పుస్తకాలను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాల పరిసరాలను



పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచాలని సూచించారు. గ్రామ పర్యటన సందర్భంగా గ్రామ సర్పంచ్ హేమలత గ్రామంలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించిన కలెక్టర్, గ్రామపంచాయతీ నిధుల నుంచి అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామస్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే గిరిధర్, తాహసిల్దార్ సైదులు , సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ సర్పంచ్ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**అనిత ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసిన సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్.**

**అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు.-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్.**



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 9):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారం అర్హులైన లబ్ధిదారులు సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలనలో భాగంగా అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారురాలు అనిత తనకు మంజూరైన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని బుధవారం గృహప్రవేశం చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి నూతన గృహాన్ని సందర్శించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారురాలు అనిత ఆమె భర్త రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరంపర్యవేక్షించాలని ,మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకున్న అనిత కుటుంబాన్ని కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవడం అభినందనీయమని,గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు ఎలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో, చెన్నారం సర్పంచ్ ప్రేమలత, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

### విద్యార్థులు నిరుద్యోగులు పోరాటం కొనసాగించాలి -మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 9):**

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని నిరుద్యోగులు, విద్యార్థులు పోరాటం కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస యాదవ్ తో కలిసి పిలుపునిచ్చారు. అప్పటివరకు విరామం లేకుండా పోరాటం కొనసాగించాలని కోరారు బుధవారం కాంగ్రెస్ పాలనపై నిరసనగా నిర్వహిస్తున్న నిరుద్యోగ విద్యార్థి గర్జన పేరుతో జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలని నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో వరకు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ నేత



మరి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదని, నిరుద్యోగులకు, ఉద్యోగాలు కల్పించలేదని హామీ ఇచ్చిన స్కూటీలను అందించలేదని విమర్శించారు. విద్యార్థులకు ఇస్తామని ప్రకటించిన విద్యార్థినిధి నిరుద్యోగ భృతి అమలు కాలేదని పేర్కొన్నారు.

## ఘనంగా సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ వేడుకలు



**మణుగూరు,సెప్టెంబర్ 9(మీడియా టుడే):**
మణుగూరు మండలం సుందరయ్యనగర్‌లో సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ సలహాదారు ఇస్లావత్ కోటియా నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నిర్మల, మణుగూరు మండల అధ్యక్షుడు గూగులోత్ రవి నాయక్, మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, మహిళా ఉపాధ్యక్షురాలు గూగులోత్ కవిత, బాణోత్ శాంతి, అజ్మీర రాజేష్ నాయక్, అజ్మీర గణేష్ నాయక్, భూక్య నాగేశ్వరావు నాయక్, బాణోత్ మంగమ్మ, గూగులోత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన సభ్యులు, నాయకులు సంఘం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మణుగూరు మండల సేవాలాల్ సేన సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ దుర్మార్గం

### - ప్రజాస్వామ్యంలో బ్లాక్ డే: బడే నాగజ్యోతి

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 9( మీడియా టుడే):**



శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యంలో మరో బ్లాక్ డే అని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి తీవ్రంగా ఖండించారు. ములుగులో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు.ప్రజా సమస్యలపై చర్చకు భయపడే రేవంత్ సర్కార్ కుట్రలో భాగంగానే ఈ సస్పెన్షన్ జరిగిందని ఆరోపించారు. ముఖ్యంగా 22 ఏ భూముల సమస్య సహా రాష్ట్రంలో నెలకొన్న కీలక ప్రజా సమస్యలు శాసనసభలో చర్చకు రాకుండా అడ్డుకునేందుకే ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతు నొక్కుతున్నారని విమర్శించారు.ప్రజల గొంతుకగా నిలబడి ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే ప్రతిపక్షాన్ని అణచివేయడం సరికాదన్నారు.ప్రశ్నిస్తే సస్పెన్షన్, నిలదీస్తే చర్యలు ఇదేనా కాంగ్రెస్ చెప్పే ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అధికార బలంతో ప్రతిపక్ష గొంతును అణచివేయవచ్చేమో కానీ ప్రజల గొంతును మాత్రం అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని, ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తూనే ఉంటామని బడే నాగజ్యోతి హెచ్చరించారు.

## చిలుకూరు మండలంలోని అన్ని గ్రామాల డిజె సౌండ్ సిస్టం నిర్వాహకులకు హెచ్చరికలతో కూడినటువంటి సలహా సూచనలు ఇచ్చిన ఎస్సై బండి మోహన్ బాబు



**చిలుకూరు:- సెప్టెంబర్ 9 (మీడియా టుడే )**
చిలుకూరు మండలంలోని డిజె సౌండ్ సిస్టం ఆపరేటర్ల్ గణేష్ చతుర్థి నవరాత్రి వేడుకలలో ఏ గ్రామంలో గణేష్ మండపం వద్ద అయినా డీజే సౌండ్ సిస్టం పెట్టినట్లయితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని డిజె సౌండ్ సిస్టం వలన హార్ట్ డీసిజ్ మరియు గుండె రక్త ప్రసరణ వ్యవస్థకు సంబంధించిన ఏవైనా ఉన్నవారికి తీవ్ర ముప్పుని కొనితేస్తుందని అధిక సౌండ్ వలన హృదయ స్పందనలో మార్పులు వచ్చి హార్ట్ ఎటాక్ వచ్చి మరణాలు సంభవిస్తున్నాయని కొంతమందికి అధిక సౌండ్స్ వినడం వలన చెవిలో ఉన్నటువంటి కర్ణభేరి దెబ్బతిని వినికిడి సంబంధిత లోపాలు వస్తున్నాయని ఇటువంటి అంతరాయాల వలన గణేష్ మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టం నిర్వహించొద్దని ప్రభుత్వం నుంచి ఎటువంటి పర్మిషన్లు లేవని డీజేలు ఏర్పాటు చేసిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని మండలంలో ఉన్నటువంటి డీజే యాజమాన్లని పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఐదుగురుపై బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగింది

## పాత విద్యుత్ స్తంభాల తొలగింపు

### - కొత్త స్తంభాల ఏర్పాటు.. వార్డు ప్రజల సమస్యకు పరిష్కారం

**భైంసా సెప్టెంబర్ 9 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



పట్టణంలోని ఫుల్‌నగర్ వార్డులో ఏళ్ల తరబడి ఇబ్బందులకు గురిచేస్తున్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ తాలోడ్ రాధిక శ్రీనివాస్ తెలిపారు.ఫుల్‌నగర్ ప్రాంతంలో పాత విద్యుత్ స్తంభాలు చాలా కాలంగా ఉండటంతో కొన్ని స్తంభాలు వంగిపోయి, విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. దీంతో వార్డు ప్రజలు విద్యుత్ సమస్యలతో పాటు భద్రతపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు దరఖాస్తు చేయడంతో పాటు తమ దృష్టికి తీసుకువచ్చారని కౌన్సిలర్ తెలిపారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి పాత స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించినట్లు వివరించారు.వార్డు ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కౌన్సిలర్ తాలోడ్ రాధిక శ్రీనివాస్ తెలిపారు. కొత్త స్తంభాల ఏర్పాటుతో విద్యుత్ సరఫరాలో సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు భద్రత మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

# రైతుల పాలిట ఆపద్బాంధవంగా 'శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్'

### ఉచిత పశువైద్య సేవలతో రైతుల మన్ననలు పొందుతున్న డాక్టర్ విహాల్, శివ.




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 9):**
గ్రామీణ రైతుల జీవనాధారమైన పాడి పశువులు, మూగజీవాలకు సకాలంలో వైద్య సేవలు అందించాలనే గొప్ప లక్ష్యంతో ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్' కార్యక్రమం కొనసాగుతోంది. రైతుల వద్దకే వెళ్లి ఉచితంగా పశువైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఈ కార్యక్రమాన్ని (బి ఏ ఐ ఎఫ్) అమలు చేస్తోంది.రైతుల కష్టాలను అర్థం చేసుకుని, పశువులు అనారోగ్యానికి గురైన సమయంలో వారికి అండగా నిలుస్తూ డాక్టర్ విహాల్ , శివ అందిస్తున్న సేవలు నిజంగా అభినం దనీయం. తమ సంస్థ ఆదేశాలను గౌరవిస్తూ, తమ బాధ్యతలను నిజాయితీగా, నిస్వార్థంగా నిర్వర్తిస్తూ రైతులకు సకాలంలో స్పందించి వైద్య సేవలు అందిస్తున్నారు.పాడి పశువులు, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కుక్కలు తదితర మూగజీవాలకు అవసరమైన వైద్య సేవలను అందిస్తూ, రైతులకు అందుబాటులో ఉండటం ద్వారా ఎన్నో కుటుం బాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తు న్నారు. ఒక పశువుకు వైద్యం అందించడం అంటే కేవలం ఒక మూగజీవాన్ని కాపాడటం కాదు... ఆ పశువుపై ఆధారపడిన రైతు కుటుంబం జీవనాధారాన్ని కాపాడటమే.ఆపద సమయంలో రైతు ఫోన్‌కు స్పందించడం, అవసరమైన సమయంలో గ్రామానికి చేరుకోవడం, పశువుకు సకాలంలో చికిత్స అందించడం వంటి సేవల ద్వారా డాక్టర్ విహాల్, శివ రైతుల విశ్వాసాన్ని సంపాదించారు. వైద్య వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావిస్తూ పనిచేస్తున్న వారి సేవాభావం ఆదర్శనీయం.నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, అంకిరోనిపల్లి గ్రామ రైతుల తరఫున డాక్టర్ విహాల్ కి, శివ కి, అలాగే శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్ ద్వారా సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.రైతుల కష్టాల్లో తోడుగా నిలిచి, మూగజీవాల ప్రాణాలను కాపాడుతూ, ఉచితంగా పశు వైద్య సేవలను అందిస్తున్న ఎస్‌బీఐ ఫౌండేషన్ మరియు శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్ సేవలు మరిన్ని గ్రామాలకు విస్తరించాలని కోరుకుంటున్నారు.మీరు అందిస్తున్న సేవలు రైతుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని,మీ సేవలకు యావత్ రైతు లోకం తరఫున శతకోటి వందనాలు తెలుపుతున్నారు రైతులు.

## షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య పై వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 9**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ రాష్ట్రానికి పట్టిన పీడ అని అందుకే ఆయన చావు కోరుతూ వెయ్యి డప్పులతో ర్యాలీ చేస్తున్నామని షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరయ్య ఓ టీవీలో మాట్లాడిన వీడియో ఆధారంగా బిఆర్ఎస్ నాయకులు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో, ఎస్సై కి ఫిర్యాదు.ఫిర్యాదు ఇచ్చిన అనంతరం జిల్లా మాజీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, మాట్లాడుతూ..తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరణాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే కె శంకరయ్య బహిరంగంగా ఓ టీవీ ప్రసారంలో వీడియో ఆధారంగా హాని చేయడానికి ప్రేరేపించేలా చేసిన వ్యాఖ్యలపై కుట్ర దారులపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో, రఘువరన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ పూర్ నరసింహ, మాధవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, నరేష్, చిట్యాల రాము, మాజీ సర్పంచులు కొండన్న, బాలకృష్ణ, లక్ష్మణ్ నాయక్, పూల్ సింగ్ నాయక్, అశోకు శేఖర్, కర్ణాకర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారుతెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ రాష్ట్రానికి పట్టిన పీడ అని అందుకే ఆయన చావు కోరుతూ వెయ్యి డప్పులతో ర్యాలీ చేస్తున్నామని షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరయ్య ఓ టీవీలో మాట్లాడిన వీడియో ఆధారంగా బిఆర్ఎస్ నాయకులు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో, ఎస్సై కి ఫిర్యాదు.ఫిర్యాదు ఇచ్చిన అనంతరం జిల్లా మాజీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, మాట్లాడుతూ..తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరణాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే కె శంకరయ్య బహిరంగంగా ఓ టీవీ ప్రసారంలో వీడియో ఆధారంగా హాని చేయడానికి ప్రేరేపించేలా చేసిన



వ్యాఖ్యలపై కుట్ర దారులపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తున్నామన్నారు,
ఈ కార్యక్రమంలో, రఘువరన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ పూర్ నరసింహ, మాధవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, నరేష్, చిట్యాల రాము, మాజీ సర్పంచులు కొండన్న, బాలకృష్ణ, లక్ష్మణ్ నాయక్, పూల్ సింగ్ నాయక్, అశోకు శేఖర్, కర్ణాకర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

### రాయిగూడెంగ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 10కుటుంబాలు



నేలకొండపల్లి సెప్టెంబర్ 9 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లిమండల పరిధిలోనిరాయిగూడెం గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన 10 కుటుంబాల వారు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ఖమ్మంని తెలంగాణ రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంత్రి పిఏ తుంబురి దయాకర్ రెడ్డి సమక్షంలో రాయిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ బోయిన వేణుఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వీరందరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు. నేలకొండపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కొర్లకుంట నాగేశ్వరావు. రాయిగూడెం గ్రామపంచాయతీ వార్డు నెంబర్లు మేకలమాధవి.కోసూరి అన్నపూర్ణ.కోసూరు రమాదేవి. బోయిన.నరసింహారావు .బోయిన గురవయ్య. మేకలబ్రహ్మం. కోసూరు రాజబాబు. కోసూరి పానకాలు. బోయన నాగరాణి. మేకలరామారావు. తీగరాములు మేకల రాజు. మేకల సాయి. మేకల కిట్టు. ఎన్నబోయిన కమలాకర్.వి నాగరాజు.గాలం గోపి. పందిటి రామారావు. తదితరులు పాల్గొన్నారు.

# కథాకార్యశాలలు బాలల్లో సృజనాత్మక శక్తిని వెలికితీస్తాయి

### మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడు

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 09 న్యూస్ :**
థాకార్యశాలలు, శిక్షణా శిబిరాలు బాలల్లోని సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని మాజీ కార్పొరేటర్ శ్రీమతి నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడు పేర్కొన్నారు.కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాదర్‌గుల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల కోసం కథాకార్యశాల, సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు, శాంతా వసంతా ట్రస్టు సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ శ్రీమతి నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడు దంపతులు హాజరయ్యారు.నాదర్‌గుల్‌కు చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త శ్రీ పైడిమర్రి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ అబ్దుల్ అహ్మద్ ఖాన్, తెలుగు ఉపాధ్యాయులు శ్రీ కాలే బీరప్ప, శ్రీ బాయికాడి నరేందర్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు కథలు, గేయాలు రాసే నైపుణ్యాలపై శిక్షణ అందించారు.ఈ సందర్భంగా బాలల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు విషయ నిపుణులు, బాలసాహితీవేత్తలు శ్రీ




తుమ్మూరి రాంమోహన్ రావు, శ్రీమతి ఆకెళ్ల వెంకట లక్ష్మి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపైఅవగాహన కల్పించారు. అనంతరం సారస్వత పరిషత్తు వారి 'రచనాకళ' పుస్తకంతో పాటు శ్రీ తుమ్మూరి రాంమోహన్ రావు రచించిన 'చిన్నారికోయిల' పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగాపోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 9**
భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రావణమాసం చివరి బుధవారంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ లో డీజే డప్పు సప్పులతో శివశక్తులతోనృత్యం చేసుకుంటూ మేకపోతుల కోళ్లు తో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. గ్రామంలోని పజలు సుఖశాం తులతో చల్లంగా ఉండాలని ఆశిస్తూ పిల్ల పాపలతో కుటుం బాల సమేతంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలలో పాల్గొన్నారు.పోచమ్మ తల్లి ఆలయ ప్రధాన పూజారులు చిలుమోజి ఉమాదేవి శంకర చారి రాధిక రాజు చారి దంపతుల ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుల పెద్ద మనుషులు 8 మంది ఆధ్వర్యంలో గ్రామస్తులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బండిసంజయ్ అన్నకుమార్తె రిసెప్షన్ కుహాజరైననున్నా రవికుమార్



**నేలకొండపల్లి సెప్టెంబర్ 9 మీడియా టుడే ప్రతినిధి**
కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్న కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకబుధవారంభద్రాచలంలో జరిగింది. ఈకార్యక్రవ వానికిపాలేరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ హాజరైనూతన వధూవరులనుఆశీర్వదించారు

# ఎస్‌జీఎఫ్ కో-కో పోటీల్లో నెక్సస్ టెక్నో స్కూల్ ఘన విజయం

### అండర్--14, అండర్--17 బాలికల విభాగాల్లో ప్రథమ స్థానాలు



**నారాయణఖేడ్:** మండల స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (గా+ఫీ)--2026 క్రీడా పోటీల్లో నారాయణఖేడ్‌లోని నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. కో-కో పోటీల్లో అండర్--14, అండర్--17 బాలికల విభాగాల్లో పాఠశాల జట్లు ప్రథమ స్థానాలను కైవసం చేసుకుని ఘన విజయం సాధించాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నిర్మల మాట్లాడుతూ విద్యార్థుల నిరంతర సాధన, క్రమశిక్షణ, క్రీడల పట్ల ఆసక్తితోనే ఈ విజయాన్ని సాధించారని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా పాఠశాల యాజమాన్యం నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన పీఈటీ వంశీ సార్, గీత మేడంకు ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అండర్--14, అండర్--17 విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. రానున్న జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్రజల ప్రాణాలను తీస్తున్న కెమికల్ పరిశ్రమలను తక్షణం తొలగించాలి

**పరిశ్రమల కాలుష్యం వల్ల నష్టపోయిన రైతంగానికి -పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలి**

**పరిశ్రమల కాలుష్యంపై స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో చర్చించాలి**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ డిమాండ్**



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:**
ప్రజల ప్రాణాలను తీస్తున్న అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో ఉన్న కెమికల్ పరిశ్రమలను తక్షణం తొలగించాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.బుదవారం సీపీఎం ఆధ్వర్యంలో పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో ఉన్న ప్రమాదకరమైన కెమికల్ పరిశ్రమలను తక్షణమే తొలగించాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పొద్దంతా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కెమికల్ పరిశ్రమల వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిశ్రమల నుంచి వెలబడుతున్న విషపూరిత రసాయనాలు, పొగ మరియు వ్యర్థాల కారణంగా వాయు కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడి ప్రజల జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పరిశ్రమల నుండి టిడీఎస్ వాల్యూ 250 నుండి 500 ఉంటేనే ప్రమాదం కానీ ప్రస్తుతం 52 వేలకు వెళ్లిందని,సిఓడీ - 0 నుండి 30 ఉంటేనే ఎక్కువ అని ప్రస్తుతం 16 నుండి 17 వేలుకు చేరింది ఆవేదన చెందారు.యుద్ధాలలో వాడే ఫాసిజన్ గ్యాస్ వదులుతున్నారని విమర్శించారు. ఈ కాలుష్యం వల్ల వ్యవసాయ భూములు, పంటలు, భూసారం మరియు సాగునీరు కలుషితమై రైతాంగం తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. పంటలు పండే పరిస్థితి లేదని, పండిన పంటలు కూడా విషంగా మారుతున్నాయని, వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేతివృత్తులు మరియు ఇతర వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులు కూడా జీవనోపాధి కోల్పోతున్నారని తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమల కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం పెద్ద ఎత్తున దెబ్బతిని క్యాన్సర్, చర్మవ్యాధులు, కిడ్నీ సమస్యలతో పాటు అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు గ్రామస్తులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కెమికల్ పరిశ్రమలను తక్షణము గ్రామాల నుండి తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడి నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం అందించి గ్రామంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి ఇంటింటికి సర్వే చేసి సరైన వైద్యం కల్పించాలని, పరిశ్రమల పొల్యూషన్ మీద స్థానిక శాసనసభ్యులు అసెంబ్లీలో చర్చించాలని జహంగీర్ డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు మాట్లాడుతు కెమికల్ పరిశ్రమల వల్ల నష్టపోతున్న ప్రజలను, రైతులను అన్ని విధాల ఆదుకోవాలని, కెమికల్ పరిశ్రమలను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని, భూసారం తాగునీరు మరియు ఇతర ఆస్తులకు జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచన వేసి న్యాయమైన పరిహారం అందించాలని, పొల్యూషన్ మరియు రైతుల నష్టాన్ని అంచనా వేయడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో గ్రామ రైతులను, ప్రజలకు అవకాశం కల్పించాలని కోరారు. విచారణ పారదర్శకంగా నిర్వహించి ప్రజల అభిప్రాయాలు నమోదు చేయాలని, పరిశ్రమల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని గుర్తించడం కోసం తిరిగి రీసర్వే నిర్వహించాలని, కాలుష్యం ప్రభావితమైన భూములు, పంటలు నీటి వనరులు మరియు జీవనోపాధి నష్టాలను సమగ్రంగా నమోదు చేసి కాలుష్యకార రసాయన సంస్థలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని పరిశ్రమలు పడే వరకు పోరాటానికి కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కి బాధితులతో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పోచంపల్లి మండల మాజీ కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు ఆయా గ్రామాల ప్రజలు, రైతులు దామోదర్ రెడ్డి, రాంరెడ్డి, నరేందర్ రెడ్డి, మహేష్, లింగయ్య, నరసింహ, బాల్ రెడ్డి, శ్రీశైలం, రంగారెడ్డి, అంజయ్య, నరసింహ, ప్రభ, ధనలక్ష్మి, రేణుక, జంగమ్మ, అమృత, రాములమ్మ, బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పాటిమట్ల జడ్పీహెచ్ఎస్ యందు నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

### సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన కానుగంటి శ్రీశైలం



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో బుధవారం రోజు నీడ్(ఛీజుజుణ)స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ నేటి విద్యార్థులే తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉన్నత స్థానం చేరుకున్న తర్వాత వారి బాగోగులను చూసుకునే బాధ్యత విద్యార్థులదేనని వారే తల్లిదండ్రులకు, దేశానికి నిజమైన సంపదని అన్నారు. స్థానిక సర్పంచ్ బండ రమా విజయ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఇక ప్రతి సంవత్సరం మన పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచడానికి ప్రధాన పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దర్శనం వెంకన్న (తెలుగు ఉపాధ్యాయులు)ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు, అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను, అంగన్వాడీ టీచర్ పుష్పలతను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటిమట్ల ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం ఎం లింగమల్లు,జి వెంకటేశ్వర్లు, బండారు మల్లయ్య,వంగూరి యాదయ్య, పిడి చిరుమర్తి యాదయ్య,ఎర్ర శంకర్, తిరుపతి నాయక్,వి కృష్ణవేణి, స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయిని వినీత,విద్యార్థినీ విద్యార్థులు, స్కావెంజర్ యాదయ్య పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి సూపరిండెంట్‌గా డాక్టర్ టి. ఉషారాణి బదిలీ

### నాగర్ కర్నూల్ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ గా సుప్రియ

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 9):**
సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న పీడియాట్రిక్ ప్రొఫెసర్ డాక్టర్ టి. ఉషారాణి హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి సూపర్డెంట్ గా బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల మేరకు ఆమె కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు.డాక్టర్ టి.ఉషారాణి 2025 జూలై నెల నుంచి నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపర్ అయినట్టుగా విధులు నిర్వహించారు ఆమె బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడటంతో పాటు పరిపాలనపరంగా పలు మార్పులు తీసుకొచ్చారని, ఆసుపత్రి సిబ్బంది పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆమె పాత్ర విశేషంగా ఉందని పలువురు గుర్తు చేసుకున్నారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నూతన గా గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. సుప్రియ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీ పై వెళు తున్న డాక్టర్ టీ. ఉషారాణికి ఆసుపత్రి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు వివిధ విభాగాల వైద్యులు,విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, నర్సింగ్ సూపర్డెంట్లు, నర్సింగ్ అధికారులు, ఆర్ఎంవోలు, కార్యాలయ సిబ్బంది, ఆమె సేవలను ఆస్పత్రిలో తీసుకొచ్చిన మార్పులను గుర్తు చేసుకుంటూ సన్మానించారు. డాక్టర్ పి ఉషారాణి బదిలీ నాగర్



కర్నూల్ జిల్లా ప్రజలకు తీరని రోడ్డుగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, అధికారులు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి రైలు కోసం పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతు



**సూర్యాపేట, సెప్టెంబర్ 9 (మీడియా టుడే)**
సూర్యాపేటకు సాధారణ రైల్వే లైన్ సాధించేందుకు రైల్వే సాధన సమితి చేపడుతున్న ప్రజా ఉద్యమానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లక్ష పోస్ట్‌కార్డులు పంపే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిబిరాన్ని బీజేపీ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు.బీజేపీ టీచర్స్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ తీకుళ్ల సాయిరెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంగా ఉన్నప్పటికీ రైల్వే సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, కార్మికులకు ఉపయోగపడే సాధారణ రైల్వే లైన్ తక్షణం అవసరమన్నారు. సాధ్యమైతే మెట్రో రైలు సౌకర్యాన్ని కూడా పరిశీలించాలని కోరారు. గతంలో ప్రతిపాదించిన బుల్లెట్ రైలు మార్గంలో సూర్యాపేటకు అవకాశం ఉండగా, మార్పు ఎందుకు జరిగిందో తేల్చాలని డిమాండ్ చేశారు.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి పాండురంగాచారి మాట్లాడుతూ సూర్యాపేట రైల్వే డిమాండ్ న్యాయమైనదని, ఈ ఉద్యమానికి బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. రైలు సౌకర్యం వస్తే రోడ్డు రద్దీ, ప్రమాదాలు తగ్గడంతో పాటు జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.బీజేపీ వన్‌టౌన్ అధ్యక్షుడు కందుల రమేష్ మాట్లాడుతూ రైల్వే అనుసంధానంతో వ్యాపార, విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ అంశాన్ని పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి రైల్వే సాధనకు కృషి చేస్తామని తెలిపారు.ప్రముఖ జాతీయవాది కుంట్ల రామకృష్ణారెడ్డి కూడా రైల్వే ఉద్యమానికి మద్దతు తెలిపారు. లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గజ్జెల వెంకటరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, మిర్యాల రామ్మూర్తి, గుడిపాటి నాగేశ్వర్‌రావు, బెలిదె అంజయ్య, రవి వర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

### మొర్రిరాజుయాదవ్ -బిఆర్ఎస్ మల్లంపల్లి మండలయూత్అధ్యక్షుడు

**మల్లంపల్లి సెప్టెంబర్ 9 (మీడియా టుడే)**
ఈరోజు మల్లంపల్లి మండల కేంద్రంలో రైతు సమస్యల పైన అగ్రికల్చర్ ఏవో గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఎరువుల యాప్ ద్వారా రైతులు మందు బస్తాలు కొనడం కోసం అనేక ఇబ్బందులు పడడం జరుగుతుందని ఎరువుల కోసం రైతులు ఫర్టిలైజర్ షాపులు మరియు ఏవో ఆఫీసులచుట్టూ పడికాపులు కాస్తున్నారని ఎరువులను యాప్ ద్వారా బుక్ చేసుకోవడం కాకుండా పాత పద్ధతిలోనే ఎరువులు కొనుక్కునే విధంగా చర్యలు చేపట్టాలని ఈ ప్రభుత్వాలు తీసుకువచ్చింది ఎరువుల యాప్ తీసేయాలని రైతే రాజు అని చెప్పేఈప్రభుత్వాలు ఈరోజు రైతును వ్యవసాయానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నట్టు అనిపిస్తుందని అన్నారు. అదేవిధంగా రైతులకు ఏదైనా అనుకోని సంఘటన జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా చేయూత కోసం తీసుకొచ్చిన పథకమే రైతు బీమా అని రైతు భీమాను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అవలంబిస్తున్న విధానాలు చాలా దుర్మార్గమని మొర్రి రాజు యాదవ్ అన్నాడు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి



వార్డ్ మెంబర్ ఎండి పాషా, యువజన విభాగం నాయకుడు కుక్కల సంపత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### -మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ నేతృత్వంలో నిరసన



**మర్కూక్ సెప్టెంబర్ 09మీడియా టూ డే**
తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి వ్యవహారం మర్కూక్ మండలంలో ప్రకంపనలు సృష్టిస్తోంది.ఇందులో భాగంగా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో మర్కూక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,శివార్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య నేతృత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు గ్రామ మధ్యలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి,కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.వినూత్న రీతిలో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.గ్రామానికి చెందినమహిళలు,యువకులు,రైతులు,బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అందరూ గులాబీ కండువాలు ధరించి"జై తెలంగాణ,జై కేసీఆర్"అంటూ నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తించారు.ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్దకు కాంగ్రెస్ నాయకులు డప్పులతో వెళ్లి ముట్టడికి యత్నించడమే ఈ నిరసనలకు ప్రధాన కారణమని,అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభలో ఉండాల్సింది పోయి,ఒక మాజీ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ ముందు ధర్నా చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బిఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నాయి.ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని,కేసీఆర్ పై దాడికి కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్నారు.మర్కూక్ లో వరుస నిరసనలుఈ ఒక్క గ్రామంలోనే కాదు గత రెండు రోజులుగా మర్కూక్ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలతో హోరెత్తుతున్నాయి.మర్కూక్ లో ధర్నా,వరదరాజపూర్ లో దిష్టిబొమ్మ దహనం,ఇప్పుడు శివార్ వెంకటాపూర్ లో దిష్టిబొమ్మ దహనం ఇలా మండలం మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తలు కదం తొక్కుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అణచివేతకు పాల్పడుతున్నా తమ పోరాటం ఆగదని,కేసీఆర్ వెంట తాము నిలబడతామని ఈ సందర్భంగా తుమ్మల కనకయ్య స్పష్టం చేశారు.

# విద్యార్థి యువజన నిరుద్యోగ నిరసన ర్యాలీతో దద్దరిల్లిన నాగర్ కర్నూల్



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 9):** విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం మరియు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నేతలు మరియు నాగర్కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డినిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చ లేదని, విద్యార్థులు, నిరుద్యోగులు ఒకవైపు ఉపాధ్యాయులు మరోవైపు ఉద్యోగ సంఘాలు మరోవైపు అంగన్వాడీ మహిళలు ఓవైపు, ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రకటించారు. ఆందోళనలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. యువతకు డిక్లరేషన్ల పేరుతో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ వి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి యువజన నిరుద్యోగ పోరుబాట ర్యాలీతో నాగర్ కర్నూల్ దద్దరిల్లింది. పెద్దఎత్తున హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు,యువకులు,నిరుద్యోగులు కదం తొక్కారు రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి విన్నతి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 9:** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, వసతి గృహంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినులకు అవసరమైన కనీస మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని పేరెంట్ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తుక్కుగూడలోని క్యాంపు కార్యాలయంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి, పాఠశాల, వసతి గృహంలో నెలకొన్న సమస్యలను వివరించారు. పేరెంట్ కమిటీ సభ్యుల సమస్యలను విన్న లక్ష్మారెడ్డి అప్పటికప్పుడు విద్యాశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న వసతి గృహ భవనం విద్యార్థినులకు అనుకూలంగా లేదని, దానిని తక్షణమే మార్చి విశాలమైన, సురక్షితమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని పేరెంట్ కమిటీ సభ్యులు కోరారు. తరగతి గదుల్లో విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా బెంచీలు, ఇతర ఫర్నిచర్ అందుబాటులో లేవని తెలిపారు.





వసతి గృహంలో విద్యార్థి ు సరిపడా పడకలు, బెడ్‌కాట్లు లేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో తగినంత లైట్లు, ఫ్యాన్లు లేకపోవడంతో దోమల సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ లేకపోవడంతో పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాఠశాలకు ప్రిన్సిపాల్‌తో పాటు అవసరమైన బోధనేతర సిబ్బంది, కేర్‌టేకర్, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని కోరారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని పేరెంట్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సురక్షితమైన వసతి గృహ భవనం, తాగునీరు, బెంచీలు, పడకలు, ఫ్యాన్లు, లైట్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

# రైతు దీక్షలో గాయపడిన నాయకులను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

## -గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి - మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి



**మర్కూక్ సెప్టెంబర్ 09మీడియా టూ డే** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలకేంద్రంలో రైతు దీక్షలో భాగంగా పోలీసుల తోపులాటలో గాయపడి ఇంటికే పరిమితమైన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మర్కూక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,శివార్ వెంకటాపూర్ సర్పంచ్ తుమ్మల కనకయ్యను గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి,మర్కూక్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డితో కలిసి ఎ ంగా వంటేరు ప్రతాప్ మాట్లాడుతూ కాలుకు బ్యాండేజీతో మంచంపై ఉన్న బిఆర్ఎస్ నాయకులను కలిసి జరిగిన ఘటనపై ఆరా తీశారు.రైతు దీక్షకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని తోసివేయడం వల్లే గాయమైందని,పోలీసుల తీరును ఖండించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ఉద్యమాలను అణచివేయాలని చూస్తోందని,కానీ తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.గాయపడిన పాండు గౌడ్,కనకయ్యలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య,మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్,మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు సాయిని మహేష్,మాజీ పిఏసీఎస్ చెర్మన్ ఇంద్రసేనారెడ్డి,మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు కిరణ్,నాయకులు పత్తి బాబు,శ్రీనివాస్,సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం

**మీడియా టుడే,ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:** ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో సెప్టెంబరు 8వ తేదీన జరిగిన 85వ స్నాతకోత్సవానికి ఓయూ ఛాన్సలర్,రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన భారత్ బయోటిక్ ఫౌండర్ ఉ చైర్మన్ పద్మభూషణ్ డాక్టర్.కృష్ణ.ఎం.ఎల్లా మరియు ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. కుమార్ మొలుగరంల చేతుల మీదుగా కొమ్ము శేఖర్ మాదిగ పీహెచ్డీ డాక్టరేట్ పట్టా అందుకోవడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై. పార్థసారథి పర్యవేక్షణలో “కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టువర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్; ఎ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్” అనే అంశంపై చేసిన విశ్లేషణాత్మక పరిశోధనకు గాను కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ పట్టా ప్రధానం చేసింది. సామాజిక న్యాయం కోసం మూడు దశాబ్దాలకు పైగా ఉద్యమిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశకత్వంలో నడుస్తున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్)లో కీలక నాయకుడిగా ఎదిగిన కొమ్ము శేఖర్ ఓయూ అధ్యక్షుడిగా, పలు జిల్లాలకు ఇంచార్జీగా తన సేవలను అందిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించారు. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం యర్కారం గ్రామంలో కూలీ పనులు చేసు కుంటూ కుటుంబాన్ని పోషించిన తల్లిద ండ్రులు కొమ్ము సరోజ-అంజయ్య దంపతులకు జన్మించిన శేఖర్ చిన్న వయసులోనే విద్యపట్ల ఆసక్తి పెంచుకొని, ఐదవ తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్యను అభ్యస ించారు. ఆపై ఎల్.బి.నగర్‌లో పదో తరగతి వరకు, ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి తక్కువ వనరులతోనే ఉన్నత విద్య వైపు అడుగులు వేశారు. నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న కాలంలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడగా, విద్యార్థి నాయకుడిగా పోరాటాలలో ముందు వరుసలో నిలబడి తన కృషితో అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసిన శేఖర్ ఒకవైపు సామాజిక న్యాయ ఉద్యమంలో కొనసాగుతూనే, మరోవైపు ఉన్నతవిద్యలో ప్రగతిని ఆపకుండా పీహెచ్‌డీ ప్రవేశం




పొంది పరిశోధనలో ప్రతిభ చాటారు. డాక్టరేట్ డిగ్రీ అందుకున్న సందర్భంగా తనకు స్ఫూర్తినిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి అదేవిధంగా పరిశోధన పూర్తిచేయడానికి ఎంతో చొరవ తీసుకొని తన గురువర్యులు ప్రొఫెసర్ వై. పార్థసారథితో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని అధ్యాపకులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు. చిన్నతనంలో కూలీ పనులు చేస్తూ మరోవైపు సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం జరిగిన దండోరా ఉద్యమంలో నిబద్ధతతో పనిచేస్తూనే, విద్యను ఆయుధంగా మార్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకున్న కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకవర్గం, విద్యార్థి సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



**మర్కుక్, సెప్టెంబర్ 9, మీడియాట్ టుడే** మర్కుక్ మండలంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్లో?ప్రజాకవి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజి నారాయ ణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు' అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.?ఈ కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయులు శ్రీమతి కృష్ణవేణి మరియు శ్రీమతి పద్మజ నేతృత్వం వహించారు. కాళోజి జయంతి సందర్భంగా విద్యార్థులకు తెలంగాణ భాషా సౌందర్యం, కాళోజి సాహిత్యం మరియు ఆయన పోరాట పటిమ గురించి ఉపాధ్యాయులు వివరి ంచారు. ?కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు సాం స్కృతిక కార్యక్రమాలు అంద రినీ ఆకట్టుకున్నాయి: ?సాంస్కృతిక నృత్యాలు: తెలంగాణ సంస్కృతి, భాషా గొప్పతనాన్ని ప్రతిబింబించే జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ?ఏకపాత్రాభినయం ?వైవిధ్యమైన వేషధారణలు (గెటప్స్): తెలంగాణ ప్రముఖుల, కవుల వేషధారణల్లో విద్యార్థులు మెరిసిపోయి వేడుకలకు ప్రత్యేక శోభను తెచ్చారు.?ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం శ్రీ వెంకటేశం మాట్లాడుతూ… “మన మాతృభాష అయిన తెలంగాణ మాండలికాన్ని, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉంది. కాళోజి అక్షర స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి” అని పిలుపునిచ్చారు.?కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు కృష్ణవేణి, పద్మజ మరియు, పాల్గొన్న విద్యార్థులను హెచ్.ఎం మరియు ఉపాధ్యాయ బృందం అభినం దించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు డి.శ్రీనివాస్, శ్రీవిద్య, సుజాత ఓంకార్ రాధాకృష్ణ, తుమ్మ కుమార్ ప్రత్యూష, శ్రీకాంత్ రమ్య,వై.సంధ్య సంతోషి కుమారి, అనుష ప్రియాంక , సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలి

**సూర్యాపేట, సెప్టెంబర్ 9 (మీడియా టుడే):**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మట్టి గణనాథులను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ డా. పురుషోత్తం రెడ్డి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొరిగాడి వెంకటేష్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొరిగాడి వెంకటేష్ ఇటీవల కంటి సంబంధిత చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# మరణించిన రాగ్యనాయక్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

## గ్రామ పెద్దల పరామర్శ

## - కుటుంబానికి అండగా నిలిచిన ఉప సర్పంచ్ ఢిల్లీ కృష్ణ



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 09 న్యూస్** కీ.శే. వంకుడావత్ రాగ్యనాయక్ గారు మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ ఢిల్లీ కృష్ణ గారు తన ఉడతాభక్తిగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.గ్రామ సర్పంచ్ రామావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనేమోనీ సుధాకర్, డప్పు యాదయ్య, రఘురాం నాయక్, చంద్రశేఖర్ నాయక్, ఎడ్ల విష్ణు, పుచ్చల వెంకటేష్ తదితరులు కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి గ్రామ పెద్దలు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# నిజాం నిరంకుశ పాలకు వ్యతిరేకంగా కలమెత్తిన గొప్ప ప్రజాకవి కాళోజి :సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, సెప్టెంబర్ 09 (మీడియా టుడే)–:** నిజం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కలమెత్తిన గొప్ప ప్రజా కవి కాళోజి నారాయణరావు అని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.బుధవారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాళోజి రాజకీయ సామాజిక చైతన్యంపై గల మెత్తిన మహోన్నత వ్యక్తి అన్నారు. అతను స్వాతంత్ర ఉద్యమంతో పాటు, తెలంగాణ తొలి దశ ఉద్యమాలు కూడా కీలక భూమిక పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపాధ్యాయులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు,నవీన్, అంగన్వాడి టీచర్ కవిత, ఏఎన్ఎం సుజాత,ఆశ కార్యకర్తలు సునీత, శ్రీలక్ష్మి, లక్ష్మి,జూనియర్ అసిస్టెంట్ వంశీ,గ్రామస్తులు లతీఫ్ బాబు,ప్రసాదు మాధవరావు, శ్రీను, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.




# జాగృతిలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు




**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు09:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ సింగన బోయిన మల్లేశం ఆధ్వర్యంలో ప్రముఖ ప్రజాకవి, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజి నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ”నా గొడవే నా కవిత”అన్యాయాన్ని ఎదిరించడమే నిజమైన జీవితం ప్రజల గొంతుకే నా గొంతుక పుట్టుక నీది చావు నీది బతుకశీత దేశానిది అనే నినాదంతో విద్యార్థులు ఇలాంటి వ్యక్తులను స్మరించుకుంటూ ఆదర్శంగా తీసుకుంటూ భవిష్యత్తులో ముందుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేష్, ఇస్తారి, సుధా కిషోరీ మరియు అధ్యాపక బృందం మరియు (విద్యార్థులు) ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.


## ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని




**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 9:**
ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని డిఎస్పి పురుషోత్తం రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో బుధవారం గణపతి పండుగ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో గణపతి పండుగ జరుపుకోవాలని, రాత్రి పది గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు వాడొద్దని, డీజే ఉపయోగించవద్దని, హిందు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా భక్తిశ్రద్ధలతో పండగ జరుపుకోవాలని, మండపాలలో భక్తి పాటలతో...అందరి సమన్వయంతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు, గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరిత సంఘటనల విషయంలో బాధ్యులైన వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి దోషులను శిక్షించాలి

### సీఎం రేవంత్ రెడ్డి- ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలియజేయడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 09:**
శాసనసభ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో చోటుచేసుకున్న కుట్రపూరిత సంఘటనల విషయంలో బాధ్యులైన వారందరిపై సమగ్ర విచారణ జరిపించి, క్రిమినల్ కేసులు నమోదు చేసి దోషులను శిక్షించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో వెల్లడించారు. శాసనసభ సమావేశాల తొలిరోజు స్పీకర్ గారిని ఉద్దేశించి దుర్భాషలాడిన ఉదంతం, దళితులు నడిచిన నేలను శుద్ధి చేసిన సంఘటనలపై యావత్ శాసనసభ ఆందోళన వ్యక్తం చేసింది. సభాపతి గారిని అవమానపరుస్తూ, జరిగిన దురదృష్టకర సంఘటన విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు అసెంబ్లీ అండగా నిలిచింది. ఈ దురదృష్టకర సంఘటనల్లో మానసిక ధైర్యం కోల్పోవద్దని స్పీకర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ అంశాలపై బుధవారం శాసనసభలో జరిగిన సుదీర్ఘ చర్చపై సభా నాయకుడు, ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ఈ విషయంలో స్పీకర్ కు ప్రభుత్వం అండగా నిలబడుతుందని చెప్పారు. సభాపతి మనసును గాయపరిచిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. “ఉన్మాదానికి లోనై ఉసిగొల్పబడిన కొంతమంది ముష్కరులు అధికారులపై దాడులు చేయడమే కాకుండా సభాపతి స్థానాన్ని అవమానించేలా వ్యవహరించారు. శాసన సభాపతి తల్లి గారిని అవమానించారు” అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దేశంపై దాడికి ప్రయత్నించిన ఉగ్రవాదులు, తీవ్రవాదులకు శాసనసభ ప్రాంగణంలో సభా అధ్యక్షుడిని అవమానిస్తూ మాట్లాడిన మాటలకు ఏమాత్రం తేడా లేదన్నారు. ఒక పథకం ప్రకారం దుర్మార్గమైన ఆలోచనతో జరిగిన దాడిగా ఈ సంఘటనను అభివర్ణించారు. “మన మాతృస్వామ్య సమాజం. స్త్రీని అపరకాళి, భద్రకాళి, భూమాత, భారతమాత, తెలంగాణ మాత అని పిలుస్తాం. ఏదైనా శక్తిని, గొప్పతనాన్ని ఆపాదించాలని, చర్చించాలని అనుకున్నప్పుడు తల్లితో పోలుస్తాం. మహిళతో పోలుస్తాం. మహిళను పూజించే మన సమాజం ఈ దేశాన్ని భారతమాత అని మహిళతో పోల్చుకుంటాం. తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ తల్లితో పోల్చుకుంటాం. అలాంటి ఈ తెలంగాణ నేల మీద ఒక తల్లిని అవమానించే విధంగా ప్రవర్తించడం దారుణం” అని ఆందోళన వ్యక్తం చేశారు. సభాపతి కి జరిగిన అవమానం సమాజానికి జరిగినట్టే. దోషులను తెలంగాణ సమాజం ఉపేక్షించదు. రజాకార్లను దిగంతాలకు తరిమి మట్టికరిపించిన చరిత్ర ఈ గడ్డది అని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలియజేయడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. కానీ సభాపతి గారి మనసుకు గాయం చేయాలన్న ఆలోచన బరితెగించి మాట్లాడారని అన్నారు. సభాపతి ని అవమానించిన వారిని చట్టపరంగా శిక్షించే విషయంలో ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరిస్తుందని చెప్పారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని ప్రభుత్వం భావించింది. విద్యారంగానికి సంబంధించిన సమస్యలు, ధరణిలో జరిగిన అక్రమాలు, 22 (ఎ) వంటి అంశాలే కాకుండా ప్రతిపక్షాలు లేవనెత్తిన చాలా అంశాలను చర్చించాలని భావించాం. ప్రజా సమస్యలపై చర్చ జరగకూడదని అడ్డుకున్నారు” అని ముఖ్యమంత్రి అన్నారు.

## గణేష్‌పల్లి పాలీహౌస్ నర్సరీలో రావెప్ విద్యార్థుల పర్యటన

### రక్షిత సాగు పద్ధతులపై ఆచరణాత్మక అవగాహన

**మర్కుక్, సెప్టెంబరు 9: మీడియా టుడే**



గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం (రావెప్)లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల కళాశాలకు చెందిన బి.ఎస్సీ. అగ్రికల్చర్ విద్యార్థులు మర్కుక్ మండలం గణేష్‌పల్లి గ్రామంలోని కూరగాయల పాలీహౌస్ నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా రక్షిత సాగు విధానాలు, నీటిపారుదల, ఎరువుల వినియోగం, పంటల నిర్వహణతో పాటు తెగుళ్లు, వ్యాధుల నియంత్రణపై విద్యార్థులు ప్రత్యక్షంగా అవగాహన పొందారు. ఆధునిక కూరగాయల ఉత్పత్తిలో అనుసరిస్తున్న సాంకేతిక పద్ధతులను పరిశీలించిన విద్యార్థులు.. పాలీహౌస్ నర్సరీ నిర్వహణ, మొక్కల పెంపకం, పంట సంరక్షణ విధానాలపై ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశం రావడం ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై విలువైన అనుభవం లభించిందని రావెప్ విద్యార్థులు బి. డింపుల్, డి. మేఘన, జె. అంకిత, కె. సుచిత్ర, ఎస్. నవ్య తెలిపారు.

## కెసిఆర్ పై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై ఫిర్యాదు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 9:**
రాయికల్ పోలీస్ స్టేషన్ లో మండల పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్నపెల్లి శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని నాయకులు ఎస్సై సుధీర్ రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉద్యమ నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య అనుచిత నేరపూరిత వ్యాఖ్యలు చేయడం సరికాదని... వెంటనే ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, కో అర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, సర్పంచులు స్వామి రెడ్డి, గుమ్మడి సంతోష్, నాయకులు ఇద్దం సుధీర్ రెడ్డి, గోపి రాజారెడ్డి, కొయ్యాడి మహిపాల్, కన్నక మహేందర్, సోహైల్, రమపతి రావు, జకిలేటి హరీష్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, ఆదిరెడ్డి, ఎద్దండి దివాకర్, ఎనుగంటి రవి, కడతల లక్ష్మీనారాయణ, నందు నాయక్, చిలుముల గంగాధర్, వాసాల రాంప్రసాద్, ఎనుగంటి రాములు, అలుపట్ల లక్ష్మణ్, రాజేందర్ రెడ్డి, వంశీ, రాజశేఖర్ రావు, తిరుపతిరెడ్డి, బూస గంగమల్లయ్య, సత్యం గౌడ్, అంజిరెడ్డి, సత్యనారాయణ, శ్రీను నాయక్, భూక్య లక్ష్మీ, సందెల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఏకమై బహుజన రాజ్యం సాధించాలి

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 9:**
బీసీలు ఏకమై బహుజన రాజ్యం సాధించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీన్మార్ మల్లన్నపై అనేక కుట్రలు చేసిందని...ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మల్లన్న శాసన మండలిలో అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, బీసీలు మరియు బహుజనులకు రాజకీయ రాజ్యాధికారం సాధించే లక్ష్యంతో టీఆర్పీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేదీ నుంచి తీన్మార్ మల్లన్న పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. బహుజన రాజ్యాధికారం కోసం జరుగుతున్న తీన్మార్ మల్లన్న పాదయాత్రను ప్రజలందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల వర్కింగ్



ప్రెసిడెంట్ అరె శేఖర్, జగిత్యాల రురల్ ఉపాధ్యక్షులు దశరథం, అగునూరి గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

### - డిఎస్పి పురుషోత్తం రెడ్డి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 9:**
అనుమానస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచించారు. రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో బుధవారం బంగారు చైన్ దొంగతనం చేసిన నిందితుల అరెస్టు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ.. ..పట్టణంలోని ఇటిక్యాల క్రాస్ ప్రాంతంలో నివసిస్తున్న కల్లెడ నర్సు(71) ఈ నెల 4న రాత్రి భోజనం చేసి పడుకున్న తర్వాత ముగ్గురు వ్యక్తులు తలుపును నెట్టుకుని ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి తన మెడలో గల ఒకటిన్నర తులాల బంగారు చైనును దొంగతనం చేసుకొని పారిపోయారు. నర్సు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు పరిశీలించి అనుమానితులపై పోలీసులు నిఘా ఉంచారు. బుధవారం పల్లికొండ నరేష్, తోపారపు నవనీత్, కల్లెడ మనోజ్ లు కుమ్మరిపల్లి నుండి రాయికల్‌లో వైపు వస్తుండగా అనుమానంతో ఎస్సై సుధీర్ రావు తన సిబ్బందితో పట్టుకుని విచారించగా చైన్ దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి 1.5 తులాల బంగారు చైను, బైక్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు, ఐడి పార్టీ పోలీసులు శ్రీనివాస్, విజయ్, తిరుమల్ లను అభినందించి రివార్డు అందజేశారు. ప్రజలు ఇళ్లలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు








**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 9:**

రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా బుధవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో, విశ్వశాంతి, కృష్ణవేణి పాఠశాలల్లో, మండలంలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ భాషను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు పద్య పఠనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు, నీరటి శ్రీనివాస్, కాటిపెల్లి గంగారెడ్డి, శోభారాణి, సదాశివ్, మహేశ్వర్ శర్మ, మచ్చ గంగాధర్, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాల చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 09 న్యూస్ : బడంగ్‌పేట్ సర్కిల్ మీర్‌పేట్ 60వ డివిజన్ పరిధిలోని మంత్రాల చెరువు కట్టపై రాబోయే వినాయక నిమజ్జన మహోత్సవానికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లను అధికారులు బుధవారం పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సీఐ వెంకటేష్, సంతోష్‌నగర్ సీఐ, బడంగ్‌పేట్ సర్కిల్ అధికారులు, హైడ్రా (న్ణ=ూూ) ఎస్ఎఫ్ఓ జమీల్‌తో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ ధర్మకర్త మాధరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మంత్రాల చెరువు వద్ద భద్రతా ఏర్పాట్లు, క్రేన్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, లైఫ్‌గార్డుల నియామకం, ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల నిఘా వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు స్థానిక ప్రజలు, వినాయక



మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరించాలని వారు కోరారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103